

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం | 26 అక్టోబర్ 2025

పేజీలు 8




## కొత్త తారు రహదారికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

### -దశాబ్దాల ప్రజలకల నెరవేరబోతుందన్న ముక్కా రూపానంద రెడ్డి

**చిట్వేలి, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా మరోఅడుగు ముందుకు వేస్తుందని అభివృద్ధి అంటే మాటల్లో కాదు పనుల్లో చూపిస్తామని ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని అదే లక్ష్యంగా పనిచేస్తామని. ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి,

మిగతా 2లో



### గాలేరు-నగరి రెండో దశ నిర్మాణ పనులు

## సత్వరమే పూర్తి చేయాలి




### - సాగునీటి ప్రాజెక్టుల అధ్యయనం

### -ఆలోచన పరుల వేదిక సభ్యుల డిమాండ్

### -అన్నమయ్య ప్రాజెక్టు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**రాజంపేట మేజర్ న్యూస్:** గాలేరు నగరి కడప నుండి కోడూరు వరకు 2వ దశ నిర్మాణానికి నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని దానితోపాటు పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా వరదలకు కొట్టుకుని పోయిన అన్నమయ్య ప్రాజెక్టుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని శనివారం ఆలోచన పరుల వేదిక సభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు, రైతు సేవా సంస్థ, అధ్యక్షులు అక్కినేని భవానీ ప్రసాద్, జలవనరులు మరియు సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు టి. లక్ష్మీనారాయణ, సెంటర్ ఫర్ లిబర్టీ, అధ్యక్షులు నలమోతు

మిగతా 2లో



## ఆకేపాడులో భూ సమస్యలు పరిష్కరిస్తాం

### -అర్హులైన అందరికీ న్యాయం చేస్తాం,,,

### -రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట మండలం ఆకేపాడు ప్రాంతంలో అర్హులందరికీ న్యాయం చేస్తూ భూ సమస్యలను పరిష్కరిస్తామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట టీడీపీ పార్టీ కార్యాలయంలో పలువురు ఆకేపాడు ప్రాంత ప్రజలు తమ సమస్యలను, ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనీ, అర్హులైన ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. చట్టబద్ధంగా ఆక్రమణలను గుర్తించి అర్హులకు అందజేస్తామని,ఇప్పటికే అనేక పిర్యాదులు అందాయని,ఆకేపాడు ఏరియాలోని భూములను చట్టబద్ధంగానే పరిష్కారం చూపుతామని ఆయన తెలియజేశారు.







## ప్రాణ దాతలుగా మారిన పోలీసులు

### -ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ పోలీసు కుటుంబాలకు మెగా వైద్య శిబిరం

### -మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శనివారం రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో ఒకపండుగ వాతావరణం నెలకొంది. విధులు, నిబంధనలు దాటి అన్నమయ్య జిల్లా పోలీసులు మానవతా దృక్పథాన్ని ప్రదర్శించారు. సమాజ రక్షణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు జరుగుతున్న సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం అన్నమయ్య జిల్లా పోలీసులు రక్తదాన శిబిరం, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాలను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానం చేసినట్లే అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం లేక ఎంతో మంది ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు. వారి

మిగతా 2లో

గాలేరు నగరి రెండవ దశ నిర్మాణ పనులు సత్వరమే మొదలుపెట్టి పూర్తి చేయాలి

# అన్నమయ్య ప్రాజెక్టు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## -సాగునీటి ప్రాజెక్టుల అధ్యయనం

## -ఆలోచన పరుల వేదిక సభ్యుల డిమాండ్





**రాజంపేట, మేజర్ న్యూస్:** గాలేరు నగరి కడప నుండి కోడూరు వరకు 2వ దశ నిర్మాణానికి నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని దానితోపాటు పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా వరదలకు కొట్టుకుని పోయిన అన్నమయ్య ప్రాజెక్టుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని శనివారం మధ్యాహ్నం ఆలోచన పరుల వేదిక సభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు, రైతు సేవా సంస్థ, అధ్యక్షులు అక్కినేని భవానీ ప్రసాద్, జలవనరులు మరియు సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు టి. లక్ష్మీనారాయణ, సెంటర్ ఫర్ లిబర్టీ, అధ్యక్షులు నలమోతు చక్రవర్తిలతో కూడిన ప్రతినిధి బృందం తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1988లో గాలేరు నగరి సుజల స్రవంతికి శంకుస్థాపన చేశారని అది నేటికీ 37 సంవత్సరాలైనా పాలకుల నిర్లక్ష్యం కారణంగా ముందుకు సాగడం లేదని రాయలసీమ ప్రాంతం లో ఉన్నటువంటి ఈ గాలేరు నగరి సుజల స్రవంతికి ఈ ప్రాంతం నుంచి ముఖ్యంగా చిత్తూరు కడప జిల్లాల నుండి ముఖ్యమంత్రులు అయినప్పటికీ ఈ ప్రాజెక్టు కు నిధులు కేటాయించకపోవడం చాలా దుర్మార్గమని నిత్యం రైతుల ప్రభుత్వం రైతులకు మేలు చేస్తామని చెప్పడం తప్పితే ఏ ఒక్కటి రైతులకు అందించినటువంటి పాపాన పోలేదని 37 సంవత్సరాలుగా గాలేరు నగరి ప్రాజెక్టు పూర్తి కాలేదంటే పాలకులకు ఎటువంటి చిత్తశుద్ధి ఉందో అర్ధమవుతుందని ముఖ్యంగా కడప జిల్లాకు 1,55,000 ఎకరాలకు, చిత్తూరు జిల్లాకు 1, 05000, ఎకరాలకు గాలేరు నగరి సుజల స్రవంతి పూర్తి కావడం ద్వారా నీరు అందుతుందని వారు అన్నారు అటువంటి పెద్ద ప్రాజెక్టును పాలకులు ఎందుకు పట్టించుకోలేదని వారు ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాలలో ఉన్నటువంటి చిన్న పెద్ద చెరువులు నిండి భూగర్భ జలాలు నిండుగా ఉంటాయని వారు వివరించారు ప్రస్తుతం అనేక ప్రాంతాలలో 1800 అడుగులు బోర్లు వేస్తే గాని ఈ ప్రాంతంలో నీరు అందడం లేదంటే ఎంత దుర్భక్షంలో ఉన్నామో అర్థమవుతున్నదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి నిద్ర వీడి ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు వరదలకు కొట్టుకొని పోయి నాలుగు సంవత్సరాలు అవుతున్న నేటికీ దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని పనులు మొదలుపెట్టడం లేదని గతంలో ఉన్నటువంటి ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు కావచ్చు గత ప్రభుత్వంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కావచ్చు ప్రాజెక్టు అవసరాలని నిమిత్తం నిధులు కేటాయించమని అడిగితే కేటాయించకుండా అశ్రద్ధ చేసి ప్రాజెక్టు కొట్టుకొని పోయే విధంగా చేశారని వారు ఆరోపించారు 1976లో ఈ ప్రాంత అవసరాల నిమిత్తం అప్పటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తే 8 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం జరిగితే నేడు పాలకుల నిర్లక్ష్యం కారణంగా అది 800 కోట్లకు చేరిందని ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన సుమారు 22,5 00 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారని ఇదే పరిపూర్ణంగా నిర్మాణం జరిగితే 40 నుంచి 50 వేల ఎకరాలకు నీరు అందుతుందని ఇక్కడి ప్రజలకు తాగడానికి కూడా నీరు అందే పరిస్థితి ఏర్పడుతుందని కావున వెంటనే ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వచ్చిన నీరు వచ్చినట్టు సముద్రం పాలు కాకుండా ఈ ప్రాంత వాసులకు అవసరాలకు ఉపయోగపడే విధంగా పాలకులు ఆలోచన చేయాలని సూచించారు ఆలోచన పరుల వేదిక సభ్యులు రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి నీటిపారుదల ప్రాజెక్టుల పైన అధ్యయనం చేస్తున్నామని ఈ అధ్యయనం తర్వాత సమగ్రమైనటువంటి రిపోర్టు ప్రభుత్వం కు సమర్పించి ఒత్తిడి తేవడానికి ప్రాజెక్టులో స్థితిగతులు మార్చడానికి ప్రయత్నం చేస్తామని దానితోపాటు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగం తో పాటు ప్రజా సంఘాలు ఈ ప్రాంత అభివృద్ధి కోరుకునే వారు పాలకులను నిలదీయాలని ఈ ప్రాంత ంలో ఉన్నటువంటి ప్రజానీకం ఆరోగ్యంగా ఉండాలంటే నీటి అవసరం చాలా ముఖ్యమని దాని గుర్తించి పాలకులను నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. ఇక్కడ ఎన్నిక కాబడిన పాలకులు ఇంత దయనీయంగా నీటి వనరుల పైన అవస్థలు పడుతూ ఉంటే ప్రజా ప్రతినిధులకు పట్టకుండా వ్యవహరించడం చాలా శోచనీయమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎన్ ఈశ్వరయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ హెల్పింగ్ హాండ్స్ అధినేత రమణ గారు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర నరసింహులు మహమ్మద్ హుస్సేన్ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు రమణ పాల్గొన్నారు.



# ప్రాణ దాతలుగా మారిన పోలీసులు




**(మొదటి పేజీ తరువాయి)**అవసరాలు తీర్చడానికే ఈ సంకల్పం అని ప్రకటించారు. ఈ పిలుపుతో స్ఫూర్తి పొందిన ఏకంగా 100 మందికి పైగా జిల్లా పోలీసులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో పాటు, రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే, మదనపల్లి డిఎస్పీ యస్ మహేంద్ర, ఏఆర్ డీఎస్పీ యం. శ్రీనివాసులు సహా పలువురు పోలీసు అధికారులు రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. రక్తదానం చేసిన ప్రతి పోలీసులను ఎస్పీ అభినందించి పండ్లు, జ్యూస్ బాటిళ్లను అందజేశారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే, వారు శాంతి భద్రతలను మరింత సమర్థంగా కాపాడగలుగుతారు అనే ఉద్దేశ్యంతో జిల్లా ఆసుపత్రుల ముఖ్య డాక్టర్ల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సాధారణ బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, అత్యంత ముఖ్యమైన డర్మటాలజిస్ట్, డెంటల్, గైనకాలజిస్టు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్ వంటి నిపుణులతో వైద్య పరీక్షలు చేయించారు. కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ మానవీయ సేవలో పాలుపంచుకున్న రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ గారు, సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్యులు నవీన్ కుమార్, శైలేష్, మహేశ్వర రాజు, రామరాజు, నాగరాజు, మస్తాన్ రావు, ప్రశాంతి మరియు వైద్య సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి, ఇతర సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త తారు రహదారికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్




**(మొదటి పేజీ తరువాయి)** వెల్లడించారు. శనివారం, చిట్వేలి మండల పరిధిలోని అభివృద్ధి పనులపై దృష్టి పెట్టామని నాయకులు తో కలసి ఒక కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో పెద్దూరు గ్రామం నుండి నగిరిపాడు ద్వారా జట్టువారిపల్లి గ్రామం వరకు తారు రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించేందుకు సీనియర్ నాయకులు పాటూరి శ్రీనివాసులురెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, పలువురు నాయకులతో కలిసి తారు రోడ్డు పనులు చేపట్టేందుకు భూమి పూజ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డికి, ఆ గ్రామాల నుండి ఘనస్వాగతం పలికారు. శాలవాలు కప్పి పుష్పగుచ్చాలతో ఆహ్వానించారు. ఎన్నో సంవత్సరాల నుండి తారు రోడ్డుకు నోచుకోక ఎదురుచూస్తున్న ఆయా గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. చక చక చిట్వేలి, రైల్వే కోడూరు డబల్ రోడ్డు పనులు సాగుతున్నాయని. అనుసంధానంగా ఈ యొక్క కారు రోడ్డును కూడా ప్రారంభించడం రైతులను ఆయా గ్రామాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు. అభివృద్ధి అంటే మాటల్లో కాదని పనుల్లో చూపిస్తామని వారు ముక్తకంఠంతో వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత పెద్దూరు నగిరిపాడు జట్టువారిపల్లి గ్రామాల ప్రజలకు చిట్వేలి కోడూరు రహదారి సులభంగా చేరుకోవడం ద్వారా వారి అభివృద్ధికి అవకాశాలు మరింత మెరుగుపడతాయని స్థానిక నాయకులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాలేరు నగరి రెండవ దశ నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**చక్రవర్తిలతో కూడిన ప్రతినిధి బృందం తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1988లో గాలేరు నగరి సుజల స్రవంతికి శంకుస్థాపన చేశారని అది నేటికీ 37 సంవత్సరాలైనా పాలకుల నిర్లక్ష్యం కారణంగా ముందుకు సాగడం లేదని రాయలసీమ ప్రాంతం లో ఉన్నటువంటి ఈ గాలేరు నగరి సుజల స్రవంతికి ఈ ప్రాంతం నుంచి ముఖ్యంగా చిత్తూరు కడప జిల్లాల నుండి ముఖ్యమంత్రులు అయినప్పటికీ ఈ ప్రాజెక్టు కు నిధులు కేటాయించకపోవడం చాలా దుర్మార్గమని నిత్యం రైతుల ప్రభుత్వం రైతులకు మేలు చేస్తామని చెప్పడం తప్పితే ఏ ఒక్కటి రైతులకు అందించినటువంటి పాపాన పోలేదని 37 సంవత్సరాలుగా గాలేరు నగరి ప్రాజెక్టు పూర్తి కాలేదంటే పాలకులకు ఎటువంటి చిత్తశుద్ధి ఉందో అర్ధమవుతుందని ముఖ్యంగా కడప జిల్లాకు 1,55,000 ఎకరాలకు, చిత్తూరు జిల్లాకు 1, 05000, ఎకరాలకు గాలేరు నగరి సుజల స్రవంతి పూర్తి కావడం ద్వారా నీరు అందుతుందని వారు అన్నారు అటువంటి పెద్ద ప్రాజెక్టును పాలకులు ఎందుకు పట్టించుకోలేదని వారు ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాలలో ఉన్నటువంటి చిన్న పెద్ద చెరువులు నిండి భూగర్భ జలాలు నిండుగా ఉంటాయని వారు వివరించారు ప్రస్తుతం అనేక ప్రాంతాలలో 1800 అడుగులు బోర్లు వేస్తే గాని ఈ ప్రాంతంలో నీరు అందడం లేదంటే ఎంత దుర్భక్షంలో ఉన్నామో అర్థమవుతున్నదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి నిద్ర వీడి ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు వరదలకు కొట్టుకొని పోయి నాలుగు సంవత్సరాలు అవుతున్న నేటికీ దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని పనులు మొదలుపెట్టడం లేదని గతంలో ఉన్నటువంటి ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు కావచ్చు గత ప్రభుత్వంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కావచ్చు ప్రాజెక్టు అవసరాలని నిమిత్తం నిధులు కేటాయించమని అడిగితే కేటాయించకుండా అశ్రద్ధ చేసి ప్రాజెక్టు కొట్టుకొని పోయే విధంగా చేశారని వారు ఆరోపించారు 1976లో ఈ ప్రాంత అవసరాల నిమిత్తం అప్పటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తే 8 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం జరిగితే నేడు పాలకుల నిర్లక్ష్యం కారణంగా అది 800 కోట్లకు చేరిందని ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన సుమారు 22,5 00 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారని ఇదే పరిపూర్ణంగా నిర్మాణం జరిగితే 40 నుంచి 50 వేల ఎకరాలకు నీరు అందుతుందని ఇక్కడి ప్రజలకు తాగడానికి కూడా నీరు అందే పరిస్థితి ఏర్పడుతుందని కావున వెంటనే ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వచ్చిన నీరు వచ్చినట్టు సముద్రం పాలు కాకుండా ఈ ప్రాంత వాసులకు అవసరాలకు ఉపయోగపడే విధంగా పాలకులు ఆలోచన చేయాలని సూచించారు ఆలోచన పరుల వేదిక సభ్యులు రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి నీటిపారుదల ప్రాజెక్టుల పైన అధ్యయనం చేస్తున్నామని ఈ అధ్యయనం తర్వాత సమగ్రమైనటువంటి రిపోర్టు ప్రభుత్వం కు సమర్పించి ఒత్తిడి తేవడానికి ప్రాజెక్టులో స్థితిగతులు మార్చడానికి ప్రయత్నం చేస్తామని దానితోపాటు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగం తో పాటు ప్రజా సంఘాలు ఈ ప్రాంత అభివృద్ధి కోరుకునే వారు పాలకులను నిలదీయాలని ఈ ప్రాంత ంలో ఉన్నటువంటి ప్రజానీకం ఆరోగ్యంగా ఉండాలంటే నీటి అవసరం చాలా ముఖ్యమని దాని గుర్తించి పాలకులను నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. ఇక్కడ ఎన్నిక కాబడిన పాలకులు ఇంత దయనీయంగా నీటి వనరుల పైన అవస్థలు పడుతూ ఉంటే ప్రజా ప్రతినిధులకు పట్టకుండా వ్యవహరించడం చాలా శోచనీయమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎన్ ఈశ్వరయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ హెల్పింగ్ హాండ్స్ అధినేత రమణ గారు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర నరసింహులు మహమ్మద్ హుస్సేన్ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు రమణ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను, తెగిన ఆనకట్టలను పరిశీలించిన ఇరిగేషన్ యస్ఈ





**పుల్లంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ ముక్కారూపానంద రెడ్డి ఆదేశాల మేరకు కడప ఇరిగేషన్ యస్.ఇ.వెంకట్రామయ్య పుల్లంపేట మండలంలోని పుల్లంగేరు కు సంబంధించిన ఆనకట్టలు నూకనపల్లి మరియు,ఎగువరెడ్డిపల్లి దగ్గర పరిశీలించి తెగిపోయిన ఆనకట్టలను,తాత్కాలిక మరమ్మత్తులు చేపించాల్సిందిగా ఇరిగేషన్ ఏ.ఇ.ఇ నాగేంద్ర నాయక్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా యస్.ఇ. వెంకట్రామయ్య మాట్లాడుతూ నీటిపారుదలకు సంబంధించి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, మరియు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అందులో భాగంగా శనివారం పుల్లంపేట మండలాన్ని పర్యటించడం జరిగిందని నీటిని వృధా కాకుండా ప్రతి చెరువు నింపే బాధ్యత తీసుకుంటామని, ఆనకట్టలు తాత్కాలిక మరమ్మతులే కాకుండా వీటిని త్వరలోనే శాశ్వత నిర్మాణాలు చేపించి పరిష్కారం చూపుతామని తెలియజేశారు. ఈ విధంగా చేయడం వల్ల మండలంలోని అన్నాసముద్రం,వత్తలూరు,రంగంపల్లి, రెడ్డిపల్లి,కొత్తపేట కోనమ్మ చెరువులు నిండి ప్రతి సంవత్సరం రైతులకు సస్యశ్యామలంగా నీరు ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య యాదవ్, సింగమాల రెడ్డయ్య రెడ్డి,పోలు ప్రేమ కుమార్, వర్ధనగారి ప్రసాద్, మరియు చుట్టుపక్క గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షుడిగా ఎస్.రెడ్డి షంషీర్

**- ఉపాధ్యక్షుడిగా ఎన్.రెడ్డెప్ప,కార్యదర్శిగా బి.మహేష్ కుమార్**

**- అట్టహాసంగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం**





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె సహకార గృహ నిర్మాణా సంఘం నూతన కార్యవర్గం శనివారం కొలువుదీరింది.అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్నికల అధికారి కే.రాజశేఖర్ రెడ్డి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.అధ్యక్షుడిగా ఎస్.రెడ్డి షంషీర్,ఉపాధ్యక్షుడిగా ఎన్.రెడ్డెప్ప (రెడ్డి రాయల్),కార్యదర్శిగా బి.మహేష్ కుమార్ (చిన్న మహేష్) మరియు సభ్యులుగా చల్లా చలపతి,శివానందర్ నాయక్,నరేష్,శివాజీ రాయల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి షంషీర్ మాట్లాడుతూ శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆశీస్సులతో మదనపల్లె సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.తెలుగుదేశం పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి తనకు ఈ బాధ్యతలు అప్పగించడం హర్షించదగ్గ విషయమన్నారు.అదేవిధంగా ఎమ్మెల్యే సూచనలు,సలహాలతో మదనపల్లె సహకార గృహనిర్మాణ సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ పదవికి తాను ఎంపిక కావడానికి సహకరించిన టిడిపి నాయకులు,కార్యకర్తలు,కూటమి నాయకులు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఇందులో భాగంగా ఎస్.రెడ్డి షంషీరును టిడిపి సీనియర్ నాయకులు,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ నాదెళ్ల శివన్న పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కే.ప్రవీణ్ కుమార్ (పర్సన్ ఇంచార్జి),రోషన్ జమీర్ (డివిజనల్ కో – ఆపరేటివ్ ఆఫీసర్) మరియు సహకార గృహనిర్మాణ సంఘం కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమండ్యం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కుషావతి నది

**- గుర్రంకొండ - గాలివీడు రాకపోకలకు అంతరాయం**

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రమైన పెద్దమండ్యంకు దక్షిణంగా ఉన్న కుషావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో మూడురోజుల నుండి గుర్రంకొండ – గాలివీడు మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.దీంతో ఇబ్బంది పడుతున్నారు.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.ఎగువ కురుస్తున్న వర్షాలకు కుషావతి నదిలో నీరు ఎక్కువై ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో ఆర్టీసీ బస్సులు,ఇతర వాహనాలు వాగు దాటడానికి సాధ్యం కాలేదు.గత కొన్ని సంవత్సరాలుగా పెద్దమండ్యం వద్ద బ్రిడ్జి నిర్మించకపోవడంతో వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు వాగు ఉధృతంగా ప్రవహించినపుడు రాకపోకలకు ఇబ్బందులు



ఏర్పడుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుషావతి నదిపై బ్రిడ్జి నిర్మించాలని వాహనదారులు,ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





## చేనేత రంగం పూర్వవైభవానికి కూటమి ప్రభుత్వం కృషి

**- నీరుగట్టువారిపల్లి పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తాం**

**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం**

**- చేనేత కార్మికులకు మగ్గాలు,మగ్గం పరికరాలు పంపిణీ**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కూటమి పాలనలో ఏపీలో చేనేత రంగం మహర్దశని సంతరించుకుంటోందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.భారత ప్రభుత్వం చేనేత మరియు జౌళి మంత్రిత్వ శాఖ 2023 – 24 సంవత్సరానికిగాను 4 స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పథకంలో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలోని కోళ్ల బైలు,రాజానగర్,నీరుగుట్ట వారిపల్లి,మదనపల్లి రూరల్ ప్రాంతాలకు చేనేత మగ్గాలు,పరికరాలు మంజూరయ్యాయి.శనివారం కాట్లాటపల్లి రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు జిల్లా చేనేత మరియు జౌళి శాఖాధికారి ఆర్.పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులైన చేనేత కార్మికులకు మగ్గాలు,మగ్గం పరికరాలు పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగంపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు.ముఖ్యంగా నీరుగట్టువారిపల్లెలో 20 వేలమంది చేనేత కార్మికులు నివసిస్తున్నారన్నారు.వారి శ్రేయస్సు కోసం తాము పనిచేస్తున్నామని తెలిపారు.గత వైసిపి పాలనలో చేనేత కార్మికులను,చేనేత రంగాన్ని విస్మరించిందని తద్వారా అనేకమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత రంగం పూర్వవైభవానికి చర్యలు చేపట్టిందన్నారు.త్వరలోనే 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేస్తామని,అర్హులైన వారికి రెండున్నర సెంటు స్థలాలు మంజూరు,ముద్ర రుణాలు అందిస్తామని స్పష్టం చేశారు.త్వరలో ముఖ్యమంత్రి మదనపల్లి పర్యటన నేపథ్యంలో నీరుగట్టుట్టువారి పల్లి పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తామన్నారు.అనంతరం జిల్లా చేనేత మరియు జౌళిశాఖ అధికారి ఆర్.పవన్ కుమార్ రెడ్డి 4 క్లస్టర్ల మొత్తం ప్రాజెక్టు వ్యయం 580.14 లక్షలని,ఈ పథకం క్రింద మోటరైజెడ్ పర్న వెల్డింగ్ డబ్బా మిషన్లు,గుంత మగ్గాలు,ఫ్రేం మగ్గాలు,240 హుక్స్ జాక్ కార్డు,ఎలక్ట్రానిక్ జాకార్డు మెషిన్,మోటరుతో కూడిన లిస్టింగ్ మిషన్ 3 లివర్ 2 లివర్ పరికరాలు మొదలైనవి చేనేత కార్మికులకు అందజేశారు.ఈ పథకం కింద చేనేత లబ్ధిదారుల నుండి వారు కోరిన పరికరాల మొత్తం విలువలో 10 శాతం మొత్తాన్ని వారి వాటా కింద చెల్లించాలని,మిగిలిన 90 శాతం మొత్తాని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని వివరించారు.ఇందులో మొదటి విడతగా 425 మంది క్లస్టర్ సభ్యులకు చేనేత మగ్గాలు మరియు ఇతర మగ్గాలు సంబంధిత పరికరాలను పంపిణీ చేయుడానికిగాను రూ.228.522 లక్షల మంజూరయ్యాయన్నారు.తద్వారా మొదటి విడతలో మంజూరైన మొత్తం పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయబడుతాయని,అలాగే అర్హులైన 30 మంది చేనేత కార్మికులకు 30 వర్క్ షెడ్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు.ఒక్కొక్క వర్క్ షెడ్డుకు రూ.1,20,000 మంజూరు చేయడం జరుగుతుందని,ఈ మొత్తం నిధులను కూడా కేంద్ర ప్రభుత్వ వాటా నుండి చెల్లించడం జరుగుతుందని,ఇందులో లబ్ధిదారులు ఎటువంటి రుసుము కూడా చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మోడెం సిద్దప్ప,రామిశెట్టి ఆంజనేయులు,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),రామిశెట్టి నీలకంఠ,నవీన్ చౌదరి,కొరముట్ల నాగరాజు,మోడెం నాగరాజు,ఎస్.రెడ్డి షంషీర్,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బీదం గురునాథ్ యాదవ్,తమ్మిశెట్టి రామకృష్ణ,5వ వార్డు కొప్పల హరినాథ్,బోనాసి జాన్ బాబు,డి.రమేష్ రెడ్డి,మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ శ్రీనాథ్,చల్లా చలపతి,ఎం.వేమయ్య,రామిశెట్టి రెడ్డి కేశవ,బండి పవన్ కుమార్,రాగినేని రఘుపతి నాయుడు,బాలమాలి శేఖర్,చేనేత విభాగం నాయకులు వెంకటరమణ,ఎంపీడీవో తాజ్ మాస్రూర్,వీఆర్వో మల్లికార్జున,పంచాయతీ కార్యదర్శులు మంజుల,గిరిధర్ నాయక్ మరియు పెద్దఎత్తున చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## పచ్చదనంతో కళకళలాడిన కలికిరి జడ్పీ ఉన్నత పాఠశాల



**కలికిరి, మేజర్ న్యూస్:** కలికిరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనాలో ఉన్న జడ్.పి. ఉన్నత పాఠశాల ప్రాంగణం ఈ శనివారం పచ్చదనంతో నిండిపోయింది. ఎన్.జి.సి (నేషనల్ గ్రీన్ కార్ప్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన "మొక్కలు నాటే కార్యక్రమం" ఉత్సాహభరితంగా, చైతన్యవంతంగా సాగింది. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం, పాఠశాల పరిసరాలను హరితవనాల్లా మలచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పూలు, పండ్ల చెట్లు, నీడనిచ్చే మొక్కలు నాటి వాటికి నీరు పోసి సంరక్షణ బాధ్యతలు స్వీకరించారు. ప్రతి విద్యార్థి "ఒక విద్యార్థి %–% ఒక మొక్క" అనే నినాదాన్ని నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయిని వి. హసీనా మాట్లాడుతూ, "ప్రకృతి మనకు ఇచ్చిన అమూల్యమైన కానుక. పర్యావరణం మన జీవితానికి ప్రాణాధారం. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని ప్రేమగా సంరక్షిస్తే మన పరిసరాలు మరింత పచ్చగా, పరిశుభ్రంగా మారుతాయి. పచ్చదనమే ప్రగతికి ప్రతీక" అని పేర్కొన్నారు.ఎన్.జి.సి కోఆర్డినేటర్ జానం సుజాత మాట్లాడుతూ "పర్యావరణ సంరక్షణ అనేది కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపించాల్సిన అవసరం ఉంది. ఈ రోజు విద్యార్థులు చూపించిన చురుకుదనం ప్రశంసనీయం. కార్యక్రమం విజయవంతం కావడంలో ఫిజికల్ డైరెక్టర్ టి.రెడ్డి మోహన్ రెడ్డి కృషి విశేషం. విద్యార్థులు నాటి మొక్కలను ప్రతిరోజూ సంరక్షిస్తే ఈ పాఠశాల ప్రాంగణం పచ్చని తోటలా మారుతుంది" అని అన్నారు.ఫిజికల్ డైరెక్టర్ టి.రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణలో చిన్న చిన్న ప్రయత్నాలకే గొప్ప ఫలితాలు వస్తాయి. ఈ రోజు విద్యార్థులు నాటిన ప్రతి మొక్క భవిష్యత్తులో ఆక్సిజన్ చెట్టు అవుతుంది. ప్రకృతితో మన బంధాన్ని బలపర్చే ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని భావిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. సబిత, ఎం. అశోక్ నాయక్, కరుణ కుమారి, ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, బోధనా సిబ్బంది, ఎన్.జి.సి సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.చివరగా పాల్గొన్న వారందరికి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ముగించారు.పాఠశాల ప్రాంగణం పచ్చదనంతో కళకళలాడగా, విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం చిగురించిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరిలో "పచ్చదనం అంటే మన భవిష్యత్తు" అనే భావనను మరింత బలపరిచింది.



# జాతీయస్థాయిలో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ ప్రతిభ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నందు ఎన్.సి.సి క్యాడెట్ కే.ఇసాక్ మరియు నాగేంద్ర వర్మలు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.వారికి యూనివర్సిటీలో అభినందన సభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిట్స్ యూనివర్సిటీ నందు ఎన్.సి.సి క్యాడెట్లు జాతీయ స్థాయిలో రాణిస్తుండటం గర్వకారణ మన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి జడ్జింగ్ డిస్టెన్స్ అండ్ ఫీల్డ్ సిగ్నల్స్ పోటీలో కే.ఇసాక్‌సిల్వర్ పతకాన్ని మరియు సి.నాగేంద్రవర్మ ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్‌లో రజత పతకం అవార్డును గెలుచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాలనుంచిసుమారు100మందికిపైగా క్యాడెట్లతో కూడిన డైరెక్టరేట్ పోటీదారులు అద్భుతమైన ప్రదర్శన చేశారని,అందులో ఈ ఇద్దరు మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ భాగస్వామి అవడం గర్వంగా ఉందన్నారు.ప్రతి క్యాడెట్ కూడా తమవంతు దేశ రక్షణకు పాటుపడాలని ఆయన అన్నారు.ప్రతి సంవత్సరం ఎన్.సి.సి క్యాడెట్స్ తమ యూనివర్సిటీకి ఎంతో పేరు ప్రతిష్టలను తీసుకు వస్తున్నారని,ఇది ఇలాగే కొనసాగాలని ప్రతి క్యాడెట్ ప్రతి క్యాంపుకు వెళ్లాలని ఆయన సూచిం చారు.ఈ క్యాడెట్లను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ప్రోఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ నాయుడు,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, ఎన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్,35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ కమాండింగ్ ఆఫీసర్‌లెఫ్టనెంట్ కల్నల్ మోనిష్. ఎన్.వి అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పి.లోకనాథన్ మరియు తిరుపతి గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సత్యేంద్ర దయా తదితరులు ఈ క్యాడెట్లకు అభినందనలు తెలియజేశారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకొడూరు పట్టణం కొత్త బజారుకు చెందిన శ్రీకారం జయమ్మ కు 51వేల 409 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి స్వగృహంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , టీడీపీ ఇంచార్జి ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల అశ్రయంగా ప్రభు త్వం నిలవడం కూటమి పాలన యొక్క ప్రధాన లక్ష్యం. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది కుటుంబాలకు అండగా నిలుస్తోందని అన్నారు. అదే విధంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల జీవితాల్లో నమ్మకాన్ని నింపుతోంది. ఈ సహాయం వారి జీవనానికి కొత్త శక్తినిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తో పాటు టిడిపి నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య ఇంచార్జనీ సన్మానించిన ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ దూండి రాకేష్ కుమార్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో కలం యోధులకు అభినందన మాల సన్మాన కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించారు.ఈ సందర్భంగాఆంధ్రప్రదేశ్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం యొక్క రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు ఉమ్మడి కడప జిల్లాకు చెందిన బద్వేల్,వేంపల్లె,రైల్వే కోడూరు, పోరుమామిళ్ల,దువ్వూరు తదితర ప్రాంతాల ఆర్యవైశ్య జర్నలిస్టులు ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులచేత అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో శైవక్షేత్ర పీఠాధిపతులు, హిందూ ధర్మ పరిరక్షకులు శివ స్వామీజీ,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు సీఎస్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ దూండి రాకేష్ కుమార్,ఆంధ్రప్రదేశ్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం కన్వీనర్ రవికుమార్ లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం వాసవిక్లబ్ ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు.



# రాష్ట్రస్థాయికి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక

– అభినందించిన అధ్యాపకులు,తోటి విద్యార్థులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా,నిమ్మనపల్లిలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో బి.కొత్తకోట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఏ.జస్వంత్ సత్తాచాటాడు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన సదరు విద్యార్థి పలనాడు జిల్లాలోజరిగేరాష్ట్రస్థాయిక్రీడల్లోపాల్గొనేందుకుఎంపికయ్యాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ గురుకుల పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికబడ్డీపోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.ఈ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా విద్యార్థి జస్వంతుని ప్రిన్సిపాల్,పిడి జి.వెంకట శివ,ప్రసాద్,ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.

# వివిధ పార్టీల నాయకులు,బీఎల్‌ఓలతో సబ్ కలెక్టర్ సమావేశం

– హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాజకీయపార్టీలనాయకులు,బీఎల్‌ఓలతో శనివారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సమావేశమయ్యారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం నందు ఓటర్ల జాబితా,పోలింగ్ బూతులపై సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగామదనపల్లె నియోజకవర్గంలో గతంలో ఉన్న పోలింగ్ బూతులకు అదనంగా మరో 65 బూతులు కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిం దని, కొత్తగా ఓటర్ల జాబితా పరిశీలించి అభిప్రాయాలువెల్లడించాలనిసబ్‌కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె టౌన్, రూరల్ ప్రాంతంలో



నివసించేవారికివారునివసించేప్రాంతంలో కాకుండా గతంలో నివసించే ప్రాంతంలో ఓట్లు ఉన్నాయని,దానిపైసమగ్ర పరిశీలన చేసి వారు నివసించే చోట ఓటుహక్కు కల్పించాలని సూచించారు. అలా చేస్తేఓటర్లకుసులువుగా ఓటు హక్కు విని యోగించుకునేఅవకాశంలభిస్తుం దన్నారు.ఈ సమావేశానికిటిడిపి,జనసేన, బీజేపీ, వైసిపీ ,సీపీఐ, సీపీఎం, బీఎస్పీఇతరపార్టీలనాయకులు హాజరయ్యారు.

# ఎక్సైజ్ శాఖ క్యూఆర్ స్కానర్ పాంప్లెట్‌ను టిడిపి ఇన్చార్జి ముక్కా ఆవిష్కరణ

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఇక మద్యం వినియోగదారులు తాము ఉపయోగిస్తున్న మద్యం నాణ్యమైనదా లేదా అనేది సులభంగా గుర్తించేందుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ స్కానర్‌ను స్థానిక నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జి, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు అరవ శ్రీధర్, ఎక్సైజ్ సీఐ తులసి లతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంతీసుకొస్తున్నసాంకేతికపరిజ్ఞానాలనుప్రజలభద్రత కోసం ఉపయోగించుకోవాలని ప్రతి వినియోగదారు జాగ్రత్తగా ఉండాలి. నకిలీ మద్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటిని నివారించడంలో ఈ క్యూఆర్ స్కానర్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోరా..?

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి ఎంపీడీవో ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు మౌలిక సదుపాయాలు చూస్తే మతి పోయేటట్లుంది. కలెక్టర్, అధికారుల నిర్లక్ష్య వైఖరి అధికార దుర్వినియోగం వల్ల భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఓబులవారిపల్లి మండల క్వార్టర్ లోని ప్రధాన కేంద్రంలో అండర్ రైల్వే బ్రిడ్జి లాంటి ఓ ప్రమాదకరమైన కెనాల్ చాలా సంవత్సరాల నుండి ఉంది. మండలంలో వివిధ ప్రాంతాల స్థానిక ప్రజలు రాకపోకలు నిత్యం జరిగిస్తూ ఉంటారు.అయితే ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రయోజనాల కోసం లేదా పౌరుల సౌలభ్యం కోసం ప్రధాన కూడలి కేంద్రకంలో ఉండే అండర్ రైల్వే బ్రిడ్జి లాంటి ఈ కెనాల్‌ని రిపేరు చేయడం కానీ మరమ్మత్తులు చేయడం కానీ లేదా ప్రజల ప్రమాదవశాత్తు నిషేధిత ఏర్పాట్లు లేదా మాదకరమైన మార్గాన్ని పూర్తిగా మూసివేయడం గాని చేయలేదు.ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలైన రెవెన్యూ మండల పరిషత్ పోలీస్ స్టేషన్ మండల విద్యా కార్యా



లయం అది సమీపాన ఈ ప్రమాదకరమైన అండర్ రైల్వే బ్రిడ్జి లాంటి కెనాల్ ఉంటుంది.భారీ వర్షాబావ పరిస్థితులు లేదా కుండపోత వర్షాలు పడే తరుణంలో ఈ రైల్వే అండర్ బ్రిడ్జి లేదా ప్రమాదకరమైన కెనాల్ వర్షపు నీటితో నిండిపో తుంది తద్వారా నిరంతర నీటి తాకిడి వల్ల రైల్వే అండర్ బ్రిడ్జ్ వాల్స్ నానిపోయి శిథిలావస్థకు చేరి రైల్వే అండర్ బ్రిడ్జ్ రైల్వే ట్రాక్ తో పాటు నాశనమై కూలిపోయే ప్రమాదం ఉంది. అదేవిధంగా రైల్వే అండర్ బ్రిడ్జికి ఇరువైపులా ఎలాంటి నిషేధిత ఏర్పాట్లు లేకపోవడం వల్ల సాధారణ రాకపోకలు జరిపే ప్రజలకు ముఖ్యంగా స్కూల్ పిల్లలకు ప్రమాదము జరిగే అవకాశం చాలా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. ఓబులవారిపల్లి మండల హెడ్‌క్వార్టర్‌లోని ప్రధాన కూడలిలోని రైల్వే అండర్ బ్రిడ్జి దర్శనమిస్తుంది.అధికారులు మండలంలోని పౌరులుకట్టేపన్నులనుజీతాల రూపంలో తీసుకుంటూ పౌరుల హక్కులను ప్రజా ప్రయోజనాలకు బాధ్యత వహించాల్సిన ఎంపీడీవో ఆయన క్రింద స్థాయి గ్రామపంచాయతీ అధికారులు సచివాలయ ఉద్యోగులు నిత్యం చూస్తూ రాకపోకలు జరిపిస్తూ ఇలాంటి ప్రమాదకర కేంద్రాలను మరమ్మత్తులను నిషేధిత ఏర్పాట్లను ఎలాంటి నివారణ చర్యలను చేపట్టకుండా నిర్లక్ష్య వైఖరిలో బాధ్యతారహితంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కావున దయచేసి సంబంధిత ప్రభుత్వ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఈ మండలం లో ఉంటున్న ప్రమాదకర కేంద్రాలను గుర్తించి నివారణ నిషేధిత మరమ్మత్తు చర్యలను చేపట్టి ప్రజా ప్రయోజనాలను కాపాడాలని అఖిల భారత అంబేద్కర్ సేన మనవి చేస్తుంది.

# ప్రజా సంక్షేమానికి తూట్లు పొడుస్తున్న కూటమి సర్కార్

– పిపిపి విధానం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం – మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమానికి కూటమి సర్కార్ తూట్లు పొడుస్తోందని,మెడికల్ కాలేజీలపై పిపిపి విధానాన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకిస్తు న్నారని, సిఎం చంద్రబాబునాయుడు జగన్మోహన్ రెడ్డిపై వున్న కోపం ప్రజలకు శాపంగా మారిందని వైసిపి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.రచ్చబండ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం నిమ్మనపల్లెమండలంరాచవేటి వారిపల్లె,రెడ్డి వారి పల్లె, బండ్లపై,కొండయ్యగారి పల్లెల్లో ముమ్మరంగా సాగింది.ఈ సందర్భంగా తొలుత రాచవేటివారి పల్లిలో స్థానిక వైసిపి నాయకులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరణ,కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించారు.అనంతరం రెడ్డివారిపల్లె, బండ్లపై,కొండయ్య గారిపల్లెల్లో రచ్చబండ కార్యక్రమంలో సంతకాల సేకరణ జరిగింది.ఇందులో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు,స్థానిక ప్రజలు సంతకాల ఉద్యమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవ చేస్తే చంద్రబాబునాయుడు రెండు సంవత్సరాలు హైదరాబాదులో ఉన్నాడు తప్ప, ప్రజల మధ్యకు రాలేదని ఎద్దేవా చేశారు.కరోనా కాలంలో ప్రజల కష్టాలలో పాలు పంచుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కితాబునిచ్చారు.వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని,అందులో మెడికల్ కళాశాలు ఎంతో ముఖ్యమైనవన్నారు.



ఇందులో జగన్మోహన్ రెడ్డి మంచిపేరు వస్తుందనే ఉద్దేశ్యంతో వాటిని పిపిపి విధానంలో మార్చడం జరిగిందని విమర్శలు గుప్పించారు.జగనన్నపై కక్ష్యతో పేదలకు వైద్యం దూరం చేస్తున్నారని,దీనిని ప్రజలు అర్థం చేసుకుని సంతకాల ఉద్యమానికి మద్దతునిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి,రమణారెడ్డి,ఎంపిపి నరసింహులు, రఘునాథ్‌రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ప్రకాష్‌రెడ్డి,రెడ్డి,శంకర్‌రెడ్డి,అసదుల్లా, ఇమామ్ ఖాన్,హేమంత్‌కుమార్,ఖాదర్‌బాషా,డవ్ నాగరాజ, రవితేజ,రెడెమ్మ, నరేంద్ర,రమ్య, విజయ భాస్కర్ రెడ్డి,నాగరాజ్,షావల్లి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల కన్నీటి గాథలు

రైతన్నలను ఆదుకుంటాం ఒంటిమిట్ట ఏవో మంజుల





**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఏకశిలా నగరం. ఒంటిమిట్టలో నేలకొరిగిన 7.5 ఎకరాల వరి పంట నేల కొరిగిందని ఒంటిమిట్ట మండల ఏవో. మంజుల తెలిపారు5 రోజులుగా కురుస్తున్న ఎడతెరిపులేని వర్షాల కారణంగా వరి పంటలు నెలకొరిగాయని ఆమె. మండలంలో చింతరాజుపల్లి. పెన్న పేరూరు. గొల్లపల్లి గ్రామాల్లో వరి పంట నేలకొరిగినట్లు ఆమె తెలిపారు. బాధిత రైతుల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.

# వివి కండ్రిగలో రచ్చబండ కార్యక్రమం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** వైయస్సార్ సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పేరిట కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం కోడూరు మండలం వివి కండ్రిగ పంచాయతీ అరుంధతి వాడ నందు గ్రామస్థులతో కలిసి సర్పంచ్ శ్రీరామ్ వినోద్ అధ్యరంలో రచ్చబండ కార్యక్రమం వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు నిర్వహించారు.కండ్రిగ పంచాయతీలో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలనుంచి సంతకాలను సేకరించి, వారికి అర్థమయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బ రామరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ నందా బాల, సర్పంచ్ రామకృష్ణ,హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీలు జనార్ధన్ రాజు,బండారు మల్లికార్జున, శ్రీరామ్ నరేంద్ర,ఆదినారాయణ, వెంకటయ్య, కరీముల్లా, సిద్దయ్య, డీవీ రమణ,ఎక్స్ జడ్పీటీసీ రాజేశ్వరమ్మ, గౌసియా, బుజ్జి, మునెంద్ర, సుబ్రహ్మణ్యం రాజు,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ఎంటి 2వ రోజు శిక్షణా కార్యక్రమం

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి లోని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో శనివారం నాడు ఎఫ్ ఎంటి రెండవరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి.వెంకటమోహన్ , వ్యవసాయ అధికారి శివనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ మాట్లాడుతూ ఎఫ్ ఎం టి లుగా ఎంపికైన ఏపీసీన్ఫ్ క్యాడర్ సభ్యులు తమ పొలాల్లో 365 రోజుల గ్రీన్ కవరేజ్ కార్యక్రమంలో భాగంగా పీఎండ్స్ పద్ధతిని అనుసరించి భూమి సారవంతతను పెంచుకోవాలి అని సూచించారు. అలాగే ఎటిఎం మోడల్ అమలు చేసి నెలకు 25,000 నుండి 30,000 వరకు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఏ గ్రేడ్ మోడల్ ద్వారా లక్షల్లో ఆదాయం సంపాదించి జీవనోపాధిని మెరుగుపరుచుకోవచ్చనివివరించారు. ఎఫ్ఎంటిలు



ఎలాఅభివృద్ధిచెందుతున్నారోఅదే విధంగా ఐసి ఆర్‌పిలుకూడా తయారై, ప్రతి ఎఫ్ఎంటి మరియు ఐసిఆర్‌పి ఐదుగురు రైతులను దత్తత తీసుకుని, వారి పొలాల్లో కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పిఎండిఎస్ వేయించి, ఎటిఎం మరియు ఏ గ్రేడ్ మోడల్‌లను అమలు చేయించి రైతులు మంచి దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందేలా చేయాలని సూచించారు. అనంతరం జెడిఏ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం బాగా చేయాలి, అలాగే ప్రతి ఒక్కరితో ప్రకృతి వ్యవసాయం చేయించాలి అని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుంది. ఈ పద్ధతి ద్వారా భూమి సారవంతత పెరుగుతుంది, పంటల నాణ్యత మెరుగవుతుంది, తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు పొందవచ్చు. రసాయనాల వినియోగం తగ్గి మానవ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయం ద్వారా నీటి వినియోగం తగ్గి నేల తేమ నిలుస్తుంది, ప్రకృతి వ్యవసాయం పద్ధతులు రైతుల జీవనోపాధిని పెంచే విధంగా, భూమి సారవంతతను పెంచి, పంటల దిగుబడిని మెరుగుపరుస్తూ, తక్కువ వ్యయంతో అధిక లాభాలుఅందించటంలోప్రధాన పాత్ర వహిస్తున్నాయని ఆయన తెలిపారు. రైతులు తమ పొలాల్లో 365 రోజుల గ్రీన్ కవరేజ్ సాధించడానికి తెలియ చెప్పారుఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్థాయి మండల స్థాయి సీనియర్ ఏపీ సీఎం ఎఫ్ క్యాడర్‌లు, అధికారులు పాల్గొని శిక్షణ పొందారు.

# నూతన ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** మెగా డీఎస్సీలో ఎంపిక కాబడి,పుల్లంపేట మండలమునకు నూతనంగా విచ్చేసిన 19 మంది ఉపాధ్యాయులకుయూటీఫ్ పుల్లంపేట మండల శాఖ వారు అభినందన సభను ఏర్పాటు చేసి, సర్వీస్ రిజిస్టర్,మెమోంటోతో ఘనంగా సత్కరించారు.ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,పుల్లంపేట మండల ఉపాధ్యాయులుగా ఎన్నిక చేసుకోవడం చాలా సంతోషదాయకమని అన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి చక్రధర్ మాట్లాడుతూ.. నూతన ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి,పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంచి,మండలానికి,జిల్లాకిమంచి పేరు తీసుకురావాలని ,నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమములో యూటీఎఫ్ నాయకులు హరి ప్రసాద్,రమణ మూర్తి,ఎస్ వి రమణ,వరదా రెడ్డి,సాంబ శివరావు,రఫీ,శ్రీనివాసులు,నాగ భూషణ్ పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమానికి కదలి రండి

వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి హయాంలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయనున్న నేపథ్యం లో దానిని వ్యతిరకిస్తూ వైయస్సార్సీపి ఈనెల 28వ తేదీన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజా ఉద్యమాన్ని చేపట్టనుంది. ఇందులో భాగంగా ఒంటిమిట్ట మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులుఈ ఉద్యమానికి కదలి రావాలని శనివారం మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజా ఉద్యమానికి సంబంధించిన గోడపత్రాలను వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మేకపాటి నందకిషోర్ రెడ్డి, మీసేవ సుబ్బారెడ్డి, తుమ్మల పెంట శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు

# రాయల్ కాపునాడు జిల్లా అధ్యక్షునిగా వై. సనత్ కుమార్...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాడెంట్ సనత్ కుమార్ ను కాపు, తెగల, బలిజ, ఒంటరి కులాల ఐక్య సంఘటనరాయల్ కాపునాడు అన్నమయ్యజిల్లా(7 నియోజక వర్గాల) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు యూత్ అధ్యక్షుడు కావలి కృష్ణ తేజ, రాయలసీమ జిల్లాల యూత్ అధ్యక్షుడు రాజనేని మధు లు రాయల్ కాపునాడు జిల్లా అధ్యక్షునిగా వై. సనత్ కుమార్ ను నియమించారు.ఈ సందర్భంగా సనత్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులస్తులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అలాగే బలిజ సంఘ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు.అలాగే ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్రబలిజనాయకులకు,బలిజసంఘ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను.నవంబర్ రెండవ తేదీన అనంతపురం పట్టణంలో కాపునాడు ఆధ్వర్యంలో జరుగుతున్న బహిరంగ సభలో నియామక పత్రాన్ని కాపునాడు జాతీయఅధ్యక్షుడుగాళ్ళసుబ్రమణ్యంచేతులమీదుగా అందజేస్తారని తెలిపారు.

# కరెంటు స్తంభాలు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి



**పీలేరు మేజర్‌న్యూస్** : కొన్ని రోజుల నుండి వర్షాలు పడటం వల్ల ఇంకా వర్షాలు ఎక్కువగా పడే సూచనలు ఉండడంతో విద్యుత్ శాఖ డి ఈ చంద్రశేఖర్ రెడ్డి శనివారం పట్టణ ప్రజలకు కొన్ని జాగ్రత్తలు సూచించారు. ముఖ్యంగాతడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దు. విద్యుత్ లైన్‌కి తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దు. చెట్లు కూడా షాక్ కొడతాయి. విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే, సంబంధిత అధికారికి కంప్లైంట్ ఇవ్వాలి. పార్కులలో గానీ, స్టేడియంలో గానీ విద్యుత్ స్తంభాలు ముట్టుకోవద్దు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోవద్దు. బయట ఉండే లైట్లు నీటిలో తడవకుండా చూసుకోవాలి. కరెంటుకు సంబంధించిన వస్తువులను తడి చేతులతో ముట్టుకోవద్దు. చిన్న పిల్లలు కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలి. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు. గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దు.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసినా, నీటిని ముట్టుకోవద్దు. ప్లగ్ తీసిన తర్వాతే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవచ్చు. ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు "డిష్ " కనెక్షన్ తీసివేయాలి. వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్‌ల యొక్క స్విచ్‌లు ఆఫ్ చెయ్యాలి. లేదంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కరెంటులైన్‌కిందసెల్‌ఫోన్ మాట్లాడ కూడదు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయితే, సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లాలి. ప్రతి కరెంటు వస్తువుకూ "ఎర్త్ " తప్పనిసరిగా ఉండాలి. లేదంటే కరెంట్ షాక్ కు గురి అవుతారని డి ఈ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో 27, 28న పాఠశాలలకు సెలవులు

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో 27, 28 తేదీల్లో అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు అక్టోబర్ 27,28వ తేదీలలో ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తూ ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని సంయుక్త కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

# మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

**కేవిపల్లి మేజర్‌న్యూస్** : కార్తీక వనమహోత్సవంలో భాగంగా శనివారం శ్రీ పీలేరు రేంజ్ అటవీ క్షేత్రాధికారి శ్రీ జయ ప్రసాద్ రావు ఆదేశాల మేరకు, ముదుపుల వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటేకార్యక్రమంనిర్వహించబడింది.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వాతావరణ కాలుష్యం రోజు రోజుకూ పెరుగుతున్న కారణంగా అతివృష్టి, అనావృష్టి వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. ఈ ప్రభావం దేశ ప్రజల జీవన విధానంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నదనిపేర్కొన్నారు.పర్యావరణపరిరక్షణకోసం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు తరచూ ఇలాంటి మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని ఉపాధ్యాయులు సూచించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీమతి సబియా సుల్తానా, బీట్ అధికారులు కె. రెడ్డి ఆసియా బీ, జగదీష్, చంద్రకళ, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు అనుకూలంగా పీలేరులో రైతు బజార్ ఏర్పాటు చేస్తాం..

జిల్లా అధికారి త్యాగరాజు



**పీలేరు మేజర్‌న్యూస్** : ప్రభుత్వం రైతుల ఆదాయం పెంచడానికి వ్యవసాయ,మౌలిక సదుపాయా లను అభివృద్ధి చేయడానికి రైతులకు అనుకూలంగా పీలేరులో రైతు బజార్ ఏర్పాటు చేస్తామని అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ మార్కెట్ యార్డ్ మార్కెటింగ్ డైరెక్టర్ త్యాగరాజు అన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం వారపు సంతలో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ త్యాగరాజు, పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమ్మూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బజార్ కోసం రైతులకు అనుకూలంగా 26 లక్షల రూపాయల అంచనాతో అధికారులకు ప్రపోజల్ పంపించామని దాన్ని త్వరలో పూర్తి చేస్తామని అన్నారు.అదేవిధంగా రైతులు పండించిన పళ్ళు, కూరగాయలు, పాల ఉత్పత్తులు పంటలకు మంచి ధరలు లభించే విధంగా, నేరుగా వినియోగదారులకు విక్రయించేందుకు అవకాశం కల్పించడానికి, ఈ రైతు బజార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు కలప రవి, గోళ్ళ కిషోర్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఇంచార్జ్ కార్యదర్శి హరినాథ్, భగవాన్, టిడిపి నాయకులు ఖాదర్, కాకులారం పల్లి వెంకటరమణారెడ్డి, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు కూటమి ప్రభుత్వం ఆమోదం

– ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు – 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ఆధ్వర్యంలో ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీంతో ఆర్టీసీ ఉద్యోగులు,కార్మికులు సంబరాలు చేసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో శనివారం మదనపల్లి ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాని యూనియన్ నాయకులు మరియు ఆర్టీసీ కార్మికులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసిశాలువాతోఘనంగా సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీసీ కార్మికుల నిర్విరామ సేవలను గుర్తించి విభాగాల వారీగా అర్హులైన వారికి పదోన్నతులు కల్పించడం హర్షణీయమన్నారు.ఇది ఆర్టీసీ కార్మికులకు కూటమి ప్రభుత్వం అందించిన దీపావళి కానుక అన్నారు.అనంతరం ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి మాట్లాడుతూ ప్రయాణికులనుసురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర క్రియాశీలక మన్నారు. ఈ నేపథ్యంలో అహర్నిశలు ప్రజాశ్రేయస్సుకు పరితపిస్తున్న ఆర్టీసీ కార్మికుల పదోన్నతులకు పచ్చజెండా ఊపడం మంచి పరిణామమన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాలు ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని కొనియాడారు.ఆర్టీసీ కార్మికులు ఇకపై రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈయు జిల్లా అధ్యక్షుడు సిపి బాబు,ఒకటవ డిపో సెక్రటరీ ఈశ్వరప్ప,డిపో అధ్యక్షుడు మధు,రెండవ డిపో అధ్యక్షుడుయు.నరసింహులు,జాయింట్ సెక్రెటరీలు, బిసిఎస్ నాయక్,యు.సి.శేఖర్,వైస్ ప్రెసిడెంట్ ఎన్.కుమార్ ,బావా జాన్ పెద్దఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంటగది దుస్థితి

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల కేంద్రం ఉమ్మడి తెలుగు రాష్ట్రం వున్నప్పుడు ఐఎస్ , ఐపిఎస్.ల గుర్తింపు తెచ్చుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగతయారుఅయిందని జనసేన పార్టీ నాయకుడు కొట్టే శ్రీహరి విమర్శించారు. ఆయన శనివారం పాఠశాలకమిటీచైర్మన్‌ఉపేంద్రతో కలిసి సందర్శించారు. పాఠశాల లోని విద్యార్థులకు "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం"ద్వార అందించే భోజనం తయారు చేసే వంట గది చూసి అవ్వాక్కు అయ్యారు. కూలడానికి సిద్ధంగా పాడుబడిన పై కప్పు, పైన నిలువ ఉన్న నీరుతో వంటశాల తడిచి ముద్దయిన తీరుపై కప్పు నుండి బయటకు కనబడే ఇనుప కడ్డీలు కూలడానికి సిద్ధం ఉండడం చూసి అర్చర్యానికిగురుఅయ్యారు . .గత వైసిపి ప్రభుత్వం నాడు నేడు క్రింద ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశామని ఊదరగొట్టే ప్రచారం చేసుకుంది. ఉమ్మడి కడప జిల్లాలోని చరిత్ర ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇది చాలాసార్లు ఈ విషయంపై అడిగిన దీనినే నాడు-నేడు క్రింద అభివృద్ధి చెయ్యలేదు . ఎన్డీఏ కూటమి నాయకులు అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం పాటుబడాలి అని ఆయన కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి హైస్కూల్ సమస్యను తీసుకొని పోయి యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని చైర్మన్ ను కోరారు, లేకపోతే పాడుబడిన భవనాలు కూలే పరిస్థితి వుంది అని చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఉంటుందని ఆయన అన్నారు.



చైర్మన్‌తో కలిసి వంటశాల తనిఖీ చేస్తున్న కొట్టే శ్రీహరి

# రాయలసీమకు నీటి కరువు నేతలకు నీతి కరువు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : నాలుగు పర్యాయాలు శాసనసభకు ఎన్నికైన ఈ ప్రాంత మాజీ శాసనసభ్యులు సొంత ఊరికి బ్రిడ్జి నిర్మించుట కోసం సంవత్సరాలుగా ఎదురు చూడాల్సిన దుస్థితి ఆ గ్రామాల ప్రజలది ఇక విషయానికొస్తే రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారి పల్లి పంచాయతీ చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లాలంటే చాలా దుర్భరమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ వర్షాకాలంలో పాలకుల నిర్లక్ష్యంతో అధికారుల అలసత్వంతోటి వర్షం వచ్చిందంటే చాలు తాత్కాలికమైన మట్టి రోడ్డు కొట్టుకుపోవాల్సిందే, నిర్మాణ దశలో ఉన్నటువంటి బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతుండడంతో మూడు కిలోమీటర్లు దూరం ప్రయాణించి సొంతగూటికి చేరుకోవలసిన దుస్థితి ఆప్రాంత ప్రజలది .కనుక నిర్మాణ దశలో ఉన్నటువంటి లిబిడ్జిని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసిలి ప్రజలకు మెరుగైన రాకపోకలను అందుబాటులోకి తీసుకురావాలి.రైల్వేకోడూరు మండల భారతీయ జనతా పార్టీ అధికారులకు, కాంట్రాక్టర్లకు విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, రాష్ట్రకిసాన్‌మోర్చామాజీకన్వీనర్ తోట శ్రీనివాసులు కిసాన్ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ మరియు వీహెచ్ పి దరిశ వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుప్పాల కిరణ్ మండల ఆఫీస్ సెక్రటరీ అందరివాడు సుబ్బారావు మహిళా నాయకురాలు కుప్పాల జ్యోతి మరియు ఇతరులు పాల్గొన్నారు.



**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MADANAPALLE**

**O.S. NO: 869/2022**

Plaintiffs: Samakari Sudhakara and another
VS
Defendants: Pathan Manzoor and 2 others

**To Defendant No.1**

Pathan Manzoor, aged about 33 years, S/o.P.Khader Basha, residing at D.No.2- 250-E-2-7, Reddies Colony, Madanapalle Town and Mandal, Annamayya District.

Please take notice that, the above case filed by the plaintiffs against you posted to your appearance on 07-11-2025 at 10:30 A.M. If you failed to appear on the said date either through an advocate or personally, the matter will be decided in exparte.

// By the order of the court//
A.Ehesanullah, Advocate, Madanapalle.

A. Ehesanullah.B.Com., B.L,
C. Vijayakumar Reddy.M.Com., LL.B.,
Shaik Nisar Ahmed. B.Sc., LL.B.,
**S.Imran, B.Tech., LL.B.,**
**ADVOCATES**
**MVK PLAZA, Marpuri Street**
**Madanapalle-517325**
**Cell:90145 85987, 93462 25070**

# అన్నదానానికి బియ్యం వితరణ

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు వండేందుకు రాయచోటి లోని అయ్యప్ప సేవా సొసైటీ కి టిడిపి నాయకులు, యువ గళం సిద్ధారెడ్డి 30 బస్తాలు బియ్యం వితరణగా అందజేశారు. రాయచోటిలో అయ్యప్ప సేవాసొసైటీద్వారావేలాదిమంది అయ్యప్ప స్వాములకు భోజనాలు వండిస్తారు .ప్రతి ఏడాది భోజనాలకు బియ్యాన్ని వితరణగా ఇస్తున్నట్లు సిద్ధారెడ్డి తెలిపారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం చాలా గొప్పదని అన్నదానం కోసం బియ్యాన్ని వితరణగా ఇవ్వడం ఆయన మంచి మనసుకు అయ్యప్ప సేవ సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు .

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీవర్షాలనేపథ్యంలో నిరంతరం అప్రమత్తం గా ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వరదలు మరియు భారీ వర్షాల విపత్తు నిర్వహణ పై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, మండల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌ద్వారాజిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలుకురిసేఅవకాశం ఉందని అన్నమయ్య జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఇవ్వడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి అందరూ ఉద్యోగులు అందు బాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రెవెన్యూ శాఖ డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులందరినీ అప్రమత్తంగా ఉండేలా చూడాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలను, పాఠశాలలను గుర్తించి, ఆ ప్రదేశంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న వాగులు, వంకలు ప్రవాహ తీవ్రతను ముందుగానే గుర్తించి ఎటువంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ ఇతర మండల పంచాయతీ శాఖల అధికారుల పరిధిలో ఆటోలో మైకల ద్వారా, దండోరా రూపంలో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు వర్షపాత నమోదును ఎప్పటికప్పుడు మండల జిల్లా స్థాయిలో తెలిసే విధంగా చూడాలని సంబంధిత శాఖను ఆదేశించారు. భారీ వర్షం కారణంగా పశువులు, గొర్రెలు, మేకలను వాగులు వంకలు దాటే సమయంలో పై నుండి వరద నీరుని ప్రవహించే ప్రదేశాలలో వెళ్లకుండా పశువుల కాపర్లు చూసే విధంగా వారికి అవగాహన కల్పించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు పనిచేయాలన్నారు. కోతకు వచ్చిన పంటలను వాయిదా వేసుకునేలా, పండించిన ధాన్యాన్ని భద్రపరిచే విధంగా రైతులకుమండల,జిల్లా స్థాయిలో ఉన్నటువంటి అధికారులు అవగాహన కల్పించి ఎలాంటి పంటనష్టంజరగకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించి వాటిని గుర్తించి జిల్లా స్థాయి అధికారులకు ఎప్పటికిఅప్పుడు సమాచారాన్ని చేరవేయాలని, అలాగే ఆ చెరువులకు గండి పడే ప్రదేశాలను గుర్తించి, ఇసుక బస్తాలను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఏర్పాట్లును ప్రతి మండల స్థాయిలోచేసుకోవాలని, ముందస్తుగా మండల గ్రామ స్థాయిలో జెసిబి ఓనర్ల ఫోన్ నెంబర్లను సేకరించి వారు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రిజర్వాయర్ లలో నీటి నిల్వలపై నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఆరోగ్యశాఖ వారిని జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండేలా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటిని అరికట్టుటకు తగు జాగ్రత్తలు తీసుకొని, మందుల కొరత లేకుండా చూడాలని, సురక్షిత శిబిరాలను ఏర్పాటు చేసే ప్రాంతంలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీలలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తొందరలో డెలివరీ అయ్యే గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న వారిని అత్యవసరమైతే పీహెచ్సీలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యశాఖఅధికారులు ఆదేశించారు. ముందస్తు సురక్షిత ప్రాంతాలను ఎంపిక చేసే ప్రదేశాల లో అవసరమైతే ప్రజలను ఆ ప్రాంతాలలో ఉంచేసమయంలో స్త్రీలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు, వారికి భోజన, త్రాగునీటి సౌకర్యం సానిటేషన్ తదితర ఏర్పాట్లకు బాధ్యత గల సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకోవాలనిమున్సిపల్‌కమిషనర్, ఎంపీడీవో, పంచాయితీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఇతర శాఖల వారితో సమన్వయం చేసుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ, వారికి కావలసిన మందులుఉండేలాచూడాలన్నారు. పాఠశాలల లో , పాత భవనాలను గుర్తించి పిల్లలకు సురక్షితంగాఉండేలాచూడాలన్నారు. తల్లితం డ్రులుపిల్లలనుచెరువులు,కుంటలు ,కాలువల లో నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈతకు వెళ్లకుండా చూడాలని అన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరా సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే దాని పరిష్కరించే విధంగా చూడాలన్నారు. మండల, గ్రామ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను, వాగులు, వంకలు సమస్యాత్మకమైన ప్రదేశాలను గుర్తించే విధంగా మండల గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నివేదికలను సంబంధిత పై అధికారులకు చేర్చలన్నారు.మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లనుఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్నిసంబంధిత అధికారులకు తెలియజేస్తూ ఏలాంటి సంఘటనలు జరగ కుండా చూడాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులకు అను గుణంగా కావలసిన ఏర్పాట్లను, కావలసిన పరికరాలను, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను, గజ ఈతగాళ్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పోలీసు, అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు.

ప్రతి శాఖ లో జిల్లా అధికారులు నియోజ కవర్గ స్థాయి, మండల స్థాయిలో ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి ఎప్పుడు అందు బాటులో ఉండే విధంగా వారి సెల్ నెంబర్లను కంట్రోల్ రూమ్ నందు నమోదు చేసి ఉంచాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలలో ప్రజలకు త్రాగునీటికి వర్ష భావ పరిస్థితుల్లో కరెంటుకోత ఏర్పడితే వాటిని నివారించేందుకు చర్యల్లో భాగంగా గ్రామ, మండల, పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి ట్యాంకులను ముందుగానే శుభ్రం చేసి వాటిని పూర్తిస్థాయిలో నింపాలని, అవసరం ఉన్నచోట జనరేటర్‌సహాయంతో నిరంతరం నిరుఅదించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గుంతలు, కాలువలు, వాగులు వంతెనలు వద్ద అధికంగా ప్రవహించే ప్రాంతాలలో , అలాగే పట్టణ ప్రాంతాలలో నాళాలలో గుంత ఎక్కువగా ఉన్న ప్రాంతంలో, వాహనాల మళ్లింపు ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు ఇతర సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం, విపత్తు సంభవించే అవకాశం ఉన్న జరిగిన వెంటనే పోలీస్‌కంట్రోల్‌రూమ్ కూడా తెలియజేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి , డిఆర్ఓ మధుసూదన్ రావు, అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ , డిపిఓ , వ్యవసాయ శాఖ , డిఎంహెచ్ఓ ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పశుసంవర్ధక శాఖ హార్టికల్చర్ అధికారులు, తహాశీల్దార్లు, ఎంపీ లు, ఎంపీడీఓ లు, వ్యవసాయం, ఉద్యా నవనం, పశుసంవర్ధకం,అగ్నిమాపక శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం
పీలేరు, తేదీ: 26-10-2025

# టెండర్ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా! అన్నమయ్య జిల్లా పీలేరు మండలం పీలేరు గ్రామపంచాయతీకి తేదీ 1-11-2025నుంచి31-03-2026 వరకు(05 నెలలు కాలమునకు) అవసరమైన ఈ దిగువ కనపరిచిన వి సరఫరా చేయుటకు 30-10-2025 తేదీన గురువారం ఉదయం 11 గంటల వరకు టెండర్ షెడ్యూలు పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు పొందవచ్చును. టెండర్లు అదే దినము గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము పీలేరు నందు స్వీకరించబడును. టెండరు వెంట టెండరు డిపాజిట్ చెల్లించిన రశీదు జతపరచవలెను. టెండర్ అదే దినము మధ్యాహ్నం 1-00 గంటకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని తెరుపబడును. ఏ కారణము తెలుపకనే టెండర్లు వాయిదా వేయుటకు గాని, రద్దు పరచుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు. ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వరుస సంఖ్య | సరఫరా వివరములు | టెండర్ షెడ్యూల్ ఖరీదు | చెల్లించవలసిన డిపాజిట్లు డిడి రూపమున |
|---|---|---|---|
| 1 | రక్షిత నీటి సరఫరా పరికరములు | రూ :100/- | రూ :20000-00లు. |
| 2 | ప్రజా ఆరోగ్య పరికరములు | రూ :100/- | రూ :20000-00లు. |
| 3 | చేతి బోరు విడిభాగములు సప్లై చేయుట | రూ :100/- | రూ :50000-00లు. |
| 4 | సిబ్బందికి పాదరక్షలు సరఫరా | రూ :100/- | రూ :1000-00లు. |
| 5 | ప్రజా ఆరోగ్య సిబ్బంది అయిల్ ,సోపులు సరఫరా | రూ :100/- | రూ :1000-00లు. |
| 6 | సిబ్బందికి యూనిఫారం సరఫరా | రూ :100/- | రూ :1000-00లు. |
| 7 | స్టేషనరీ సరఫరా | రూ :100/- | రూ :1000-00లు. |
| 8 | సిబ్బంది యూనిఫారం కుట్టుట | రూ :100/- | రూ :1000-00లు. |
| 9 | రక్షిత నీటిసరఫరామోటరు పంపుసెట్లు మరమ్మత్తులు | రూ :100/- | రూ :6000-00లు. |
| 10 | పారిశుద్ధ్య పనులు చేయుటకు ట్రాక్టర్లనుసప్లై చేయుట | రూ :100/- | రూ :1000-00లు. |
| 11 | పారిశుద్ధ్య నీటి సరఫరా మరియు ఇతర అత్యవసర పనులకు జెసిబి ని సప్లై చేయుట | రూ :100/- | రూ :1000-00లు. |
| 12 | ప్రకటనల కొరకు జీపు /ఆటో మైకుతో సహా సప్లై చేయుట | రూ :100/- | రూ :1000-00లు. |
| 13 | మోటర్లు/వీధి దీపముల రిపేర్‌కి క్రే యిన్ సప్లై చేయుట | రూ :100/- | రూ :2000-00లు. |
| 14 | మోటర్లు/వీధి దీపముల ముడి పరికరములు సరఫరా చేయుటకు | రూ :100/- | రూ :20000-00లు. |

గమనిక:
1. ఐటమ్ 1 నుండి 7వరకు ఎం.పి.జి.యస్.టి ధ్రువపత్రము కలిగివున్న వారికే టెండర్ ఫారం ఇవ్వబడును.
2. పంచాయితీకి పన్నులు మరియు లీజు మొత్తములు బకాయిపడిన వారు టెండర్‌లో పాల్గొనుటకు అర్హులు కారు.
3. టెండరును వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు పంచాయితి కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు.
4. డిపాజిట్లు ఎస్. బి. ఐ, పీలేరులో చెల్లుబాటు అగునట్లుడి.డి. సెక్రటరీ, గ్రామపంచాయతీ, పీలేరు వారి పేరును తీసి జతపరచవలెను
5. ఇతర వివరములకు కార్యాలయ పనివేళ నందు తెలుసుకొనవచ్చును.

జే .బ్రహ్మానంద రెడ్డి
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, పీలేరు.

శ్రీ డాక్టర్ .షేక్ హబీబ్ భాషా
మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ,పీలే రు.

# విద్యార్థులు దైనందిన జీవితంలో ధ్యానాన్ని అలవాటుగా మార్చుకోవాలి

## – ఇషా ఫౌండేషన్ వారిచే విశ్వం కళాశాలలో ధ్యానంపై అవగాహన




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోటమండలం,అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజ నీరింగ్ కళాశాలలో ఇషా ఫౌండేషన్ (సద్గురు ఆధ్వర్యంలోని సంస్థ) వాలంటీర్ల ఆధ్వర్యంలో శనివారం విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ధ్యానశిబిరం నిర్వహించబడింది.ఇందులో భాగంగా ఇషా ఫౌండేషన్ వాలంటీర్లు విద్యార్థులకు ధ్యానం యొక్క ప్రాముఖ్యత మానసికప్రశాంతత,ఆత్మవిశ్వాసం పెంపొం దించుకోవడం విద్యాఒత్తిడి తగ్గిం చుకునే పద్ధతులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.వారు విద్యార్థులు రోజువారీ జీవితంలోధ్యానాన్నిఅలవాటు చేసుకోవడం ద్వారా దృష్టి కేంద్రీకరణ ,శాంతి, సృజనా త్మకతను పెంచుకోవచ్చని ఇషా ఫౌండేషన్ వాలంటీర్‌సి.హర్షితవివ రించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడతా యని తెలిపారు.ధ్యానం విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలను పెంపొందించి, వారి వ్యక్తిత్వ వికాసానికి సహకరిస్తుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతిరోజు మిరాకిల్ ఆఫ్ మైండ్ యాప్ ఉచితంగా మెడిటేషన్‌చేసుకో వడానికి వాడుకోవచ్చని, ఇది యావత్ మానవాళికి ఆరోగ్యంగా బ్రతకడానికి శ్రీసద్గురు వారి విజన్ అని తెలియ ఁజేశారు.ప్రతి ఒక్కరూ మిరాకిల్ ఆఫ్ మైండ్ ఆప్‌ను వాడాలని విద్యా ర్థుల కు సూచించారు.ఈ కార్యక్రమంలో కళా శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇషా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు



# ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి

– దేశభక్తికి, సేవాభావానికి ప్రతీక స్కౌట్స్ – నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి – జిల్లా విద్యాశాఖాధికారి వెల్లడి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. రాయచోటి లోని డైట్ నందు శనివారం నుండి ప్రారంభమైన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లకు 7 రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనిట్‌లీడర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొందించడానికి బాలభటుల ఉద్యమం( స్కౌట్స్ అండ్ గైడ్స్) తోడ్పడుతుందన్నారు.స్కౌట్ నందు ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలను అక్టోబర్ 31వ తేదీ లోపల ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలల్లో స్కౌట్ కార్యకలాపాలను నిర్వహించా లన్నారు. స్కౌట్‌సర్టిఫికెట్స్ కలవారికి విద్యా ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్యఅతిథి ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యూనిఫామ్ తో పాటు 32 జతల స్కౌట్






యూనిఫామ్ ను కూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తామన్నారు. యూనిట్ లీడర్లకు గౌరవ వేతనం అందించేందుకు, వారికి బదిలీలలోప్రాధాన్యతఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, ఎల్‌ఓసి లు (లీడర్ ఆఫ్ ది కోర్స్) జయరాం, శివప్రసాద్, వెంకటేశ్వర్లు, శకుంతల, అబ్జర్వర్ కమల కన్నన్, అసిస్టెంట్ లీడర్ ట్రైనర్స్ రమణయ్య,లక్ష్మీకర్,అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్,యువఆపదమిత్రనోడల్ ఆఫీసర్ గురునాథరెడ్డి,అసిస్టెంట్‌సెక్రటరీభాస్కర్‌రెడ్డి,స్కౌట్ జిల్లా కోశాధికారిమార్లఓబుల్‌రెడ్డి, జిల్లాలోని 160 మంది అడ్వాన్స్‌స్కౌట్‌మాస్టర్స్,గైడ్‌కెప్టన్లు పాల్గొన్నారు.

## బాలుడి వైద్యానికి ఎమ్మెల్యే,ఎంపీ చేయూత

– కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సాయం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని ఇందరమ్మ కాలనీ నందు నివాసముంటున్న ఆటో డ్రైవర్ షమీ కుమారుడు మహమ్మద్ అయాన్ (7) ఇటీవల ప్రమాదవశాత్తు గోడపైనుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ ప్రమాదంలో విద్యార్థి కిడ్నీలకు ముప్పు ఏర్పడింది. దీంతో చిన్నారికి శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. శస్త్ర చికిత్సకు రూ.పది లక్షల వరకు ఖర్చు అవుతున్న నేపథ్యంలో చిన్నారి తల్లిదండ్రులు దాతలను ఆశ్రయించారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి దృష్టికి వెళ్లగా చిన్నారి శస్త్ర చికిత్స కోసం రూ.లక్ష ద్వారా బి.కొత్తకోట వైఎస్సార్సీపీ పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆ నగదును బాలుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాలుడు త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలనే ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఖలీల్ అహ్మద్,మాజీ వైస్ సర్పంచ్ మాలిక్,నాయకులు జాఫర్ బాషా,టి.షాహిన్ ఖాన్,సి.ఆర్.చిన్నికృష్ణ, మరియు ఎస్ఎస్ ఫయాజ్,కో –ఆప్షన్ నజీర్,మాజీ సచివాలయం కన్వీనర్ గుమ్మడికాయల చాంద్ బాషా,సంకు సబ్జి,పవన్ రాయల్,ముజీర్ షేక్, సుభాన్,సల్లు ఖలీం,ఖాదర్ వలి,మౌలా,రాఘవ,పఠాన్,బావాజాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్‌గా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్‌గా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ శనివారం బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించి పూలబొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజవర్గ టిడిపి నేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నూతనంగా ఆసుపత్రి సూపరింటిండెంట్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ను అభనందించారు. ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాక ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని సూచించారు. ఇకపోతే డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ సివిల్ సర్జన్ గా పనిచేస్తున్నారు. ఈయన 1998లో వైద్యవృత్తిలోకి ప్రవేసించి ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నారు. అనంతరం 2008లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటిండెంట్‌గా పని చేశారు. అనంతరం 2022లో ప్రొద్దుటూరు లోని జిల్లా ఆసుపత్రిలో సూపరింటిండెంట్‌గా పని చేశారు. ప్రొద్దుటూరులో పనిచేసే సమయంలో ప్రభుత్వఆసుపత్రిఅభివృద్ధికోసం కృషి చేశారు. మొత్తం ఆయన 27 సంవత్సరాల నుంచి వైద్య వృత్తి ద్వారా ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నారు. ప్రజలకుచేసినసేవలు,మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆశీస్సులతో డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్‌గా బాధ్యతలుతీసుకున్నారనిచెప్పవచ్చు. ఈ సందర్భంగా సూపరింటిండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాయచోటిఏరియాప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికికృషిచేస్తానని తెలిపారు. ఆసుపత్రి పరిపాలన విషయంలో కానీ,వైద్యులు,వైద్య సిబ్బంది సమస్యల పరిష్కారంలోముందుఉంటానని తెలిపారు. రాయచోటి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌గాశనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్‌లక్ష్మీప్రసాద్‌నుఆసుపత్రి వైద్యులు వెంకటశివ,కోటేశ్వరి,కిరణ్ కుమార్,అనిల్, ఆజాజ్, స్టాఫ్ నర్స్‌కమల,ఏపీజీఈఏరాయచోటి తాలూకా అధ్యక్షులుఓర్సుసాయికుమార్,కార్యదర్శి సుజిత్ ,ట్రెజరర్ సురేష్ బాబు,సహాయ కార్యదర్శి రఘు,జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి నాయక్,పెన్షనర్ల సంఘం నాయకులు రాజాతో పాటు పలువురు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.



## ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోవాలి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు నిన్నటి నుంచి ఆధార్ అప్డేట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని శనివారం , చిట్వేలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి.కే.శ్రీనివాసులు తెలిపారు. ఆయన ఆధార్ అప్డేట్ సేవా కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది. సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లోని ఆధార్ కార్డు లేని విద్యార్థులకు ఆధార్ కార్డులు పొందునట్లు చూడ వలెను, ఎందుకనగా ప్రతి ఒక్క విద్యార్థి ఏపీ ఏఏఆర్ఐడి, అవసరమై ఉన్నది,ఆధార్ కార్డు ఉంటేనే ఏపీ ఏ ఏ ఆర్ జనరేట్ చేయవచ్చును. ఆధార్ కార్డు నందు పేరు,ఫింగర్ అప్డేట్,ఐరిష్, ఫోన్ నెంబర్ లింకు మొదలగు వాటిని అప్డేట్ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ చిట్వేల్ మండలంలోని అన్ని ప్రభుత్వ %డ% ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల ఈ అవకాశమును వినియోగించుకొని అందరు విద్యార్థులు 100% ఆధార్ కార్డులు పొందునట్లు చూడవలెనని కోరారు. ఆధార్ సేవల అప్డేట్ కోసం వచ్చేవారికి సరైన సూచనలు సలహాలు ఇవ్వడానికి ప్రత్యేకంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులైన రాజశేఖర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటుపాఠశాలలు కళాశాలల్లో ఏ ఒక్క విద్యార్థికి ఆధార్ కార్డు లేదు అనే సమస్య రాకూడదని అన్నారు. సోమవారం కూడా ఆధార్ అప్డేట్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలియజేశారు.

# ప్రజల భద్రత...మా ప్రాధాన్యత

– ముంతా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – తహసిల్దార్ నరసింహ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా సర్వోన్నత అధికారి ఆదేశాల మేరకు వాతావరణ శాఖ నుండి అందిన సమాచారం మేరకు ముంతా తుఫాన్ ప్రభావం పట్ల రాయచోటి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ నరసింహా కుమార్ పేర్కొన్నారు. ఈనెల 26 నుండి 29వ తేదీ వరకు కురిసే భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలకు కొన్ని సూచనలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితులు తప్ప వర్షంలో బయటకు వెళ్లరాదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసు కోవాలన్నారు. వంకలు, వాగులు, నదులు, చెరువులు, జలాశయాలు అన్ని నిండుకుండల్లా ఉన్నాయి కాబట్టి సరదా కోసం నీటిలో దిగకూడదని సూచించారు. ప్రమాదం పొంచి ఉన్న ప్రదేశాల వద్ద అధికారులు రేడియం స్టిక్కర్లు, రిబ్బన్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తుఫాను గాలి వానలు లేదా ప్రకృతి విపత్తుల సందర్భంలో విద్యుత్ అంతరాయం, రోడ్లు దెబ్బతినడం, చెట్లు లేదా విద్యుత్ వైర్లు తెగిపడిపోవడం, ఇళ్లల్లోకి నీరు చేరడం, పంట నష్టం, ఆహార కొరత లేదా తాగునీరు తదితర సమస్యలు సంభవించినప్పుడు ప్రజలు కంట్రోల్ రూమ్ 8523078182 సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో కచ్చా ఇళ్లలో నివసించే వారు వర్షం పడే సమయంలో ఆ ఇళ్లలో ఉండకూడదన్నారు. బంధువుల ఇళ్లలో లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉండాలన్నారు. అధికారులు ప్రమాదం పొంచి ఉంది ఇల్లు ఖాళీ చేయాలని సూచించినపుడు వెంటనే సహకరించి ఇళ్లు ఖాళీ చేయాలన్నారు. రాబోయేనాలుగురోజులపాటు అవసరమైన ఆహార పదార్థాలు, నీరు, దీపాలు, మందులు మొదలైనవి ముందుగానే సిద్ధం చేసు కోవాలన్నారు.

## ఓకే కుటుంబంలో నలుగురి మృతి బాధాకరం

ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా చినటేకూరులో జరిగిన ఘోర బస్సుప్రమాదంపై ఒంటిమిట్ట తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు . గజ్జల నరసింహారెడ్డి. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒకే కుటుంబం కు చెందిన. గోర్ల. రమేష్. భార్య అనూష. కుమారుడు యశ్వంత్. కూతురు మనవిత లు మృతి చెందడం బాధాకరం. అన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి కాజా మొహిద్దీన్



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక పాఠశాలలు పిల్లల అభివృద్ధికి వారి జ్ఞానానికి మెరుగుపరిచేందుకు ప్రాథమిక పాఠశాలలు ఎంతో దోహదపడాలని పిల్లలలో నైపుణ్యత పెంపొందించేందుకు చొరవ చూపాలని. చిట్వేలి ఎంఈఓ1 ఖాజా మొహిద్దీన్, వెల్లడించారు. చిట్వేలి పట్టణంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు ఉపాధ్యాయులకు తగు సూచనలు అందజేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనాన్నిఅందరితోకలిసిభోజనంచేశారు.భోజనం రుచిగా ఉందని ప్రభుత్వ నిబంధనలప్రకారం చేయాలని వంట వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు నాగరత్నమ్మ, ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు, వసంతమ్మ, విద్యార్థులు, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



తహసిల్దార్ అమరేశ్వరి

**నందలూరు మేజర్ న్యూస్:** మంతా తుఫాను ప్రభావ కారణముగా నాలుగు రోజుల పాటు అనగా 26/10/2025 నుండి 29/10/ 2025 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరిక. చెయ్యేరు నదీ పరివాహక ప్రాంత ప్రజలు, పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు, చేపలు పట్టే వారు, రైతులు మరియు సామాన్య ప్రజలు ఎవరు నదీ తీరం దగ్గరకు వెళ్లకూడదు అని తహసిల్దార్ తెలియజేశారు.లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అత్యవసర పరిస్థితులలో మాత్రమే బయటికి రావలేనని గ్రామంలో ప్రజలందరూ చెరువులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, గ్రామంలోని పిల్లలను చెరువులు, బావులు, కాలువల వద్దకు ఈతకు పంపరాదని తెలియజేశారు. కరెంటు పోళ్ళు, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, కూలిపోవుటకు సిద్ధంగా ఉన్న గోడలు, వగైరాల వద్దకు పిల్లలను పంపరాదని తల్లిదండ్రులకు తెలియ చేయవలసినదిగా కోరడమైనది అత్యవసర పరిస్థితులలో సమాచారాన్ని నందలూరు కార్యాలయములో ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూము నందు ఏర్పాటు చేయబడినటి ఫోన్ నెంబరు 7981124493

## వృత్తి విద్య కోర్సులతోనే మెరుగైన ఉపాధి అవకాశాలు

– అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.మల్లీశ్వరి వెల్లడి




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** వృత్తి విద్య కోర్సులతోనే ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని మదనపల్లి పట్టణం,చంద్ర కాలనీలోని డాక్టర్ బి.ఆర్అంబేద్కర్బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.మల్లీశ్వరి పేర్కొన్నారు.శనివారం ఒకేషనల్ టీచర్ ఎన్.మాళవిక స్వాతి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల విద్యార్థినులు ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. ఇందులో భాగంగా నీరుగట్టువారిపల్లెలోని చేతి మగ్గాలు మరియు విద్యుత్ మగ్గాలను విద్యార్థులను పరిశీలించారు.చేనేత కార్మికుల ద్వారా చీరలు నేయడం,వాటికి రంగులు అద్దడం వంటి అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకేషనల్ టీచర్ మాళవిక స్వాతి మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సులతో రానున్న రోజుల్లో ఉపాధి అవకాశాలు వేగంగా లభిస్తాయన్నారు. ఒకేషనల్ కోర్సులలో భాగంగా పాఠశాల విద్యార్థినులను (అప్పియరల్ మేడ్ అప్) ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇండస్ట్రియల్ విజిట్ కి తీసుకెళ్లి పలు చేతివృత్తులపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో ప్రిన్సిపాల్ మల్లీశ్వరి సహకారంతో వృత్తి విద్య కోర్సులపై మరింత ప్రాచుర్యం తీసుకొస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు కె.స్వాతి,కే.మేనక,దిల్షాద్ హేమలత మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## వీరమల్లు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రసాద్ బాబు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామం మద్దిరాలవాండ్లపల్లెలో బోటేక్ ఆనంద్ తండ్రి బర్నేపల్లి వీరమల్లు పార్థీవ దేహానికి నివాళులర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు. శనివారం వీరమల్లు మస్సన వార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరమల్లు ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు.



## వర్షాల కారణంగా పాఠశాలలకు 27,28 సెలవులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో భారీ వర్షాలు కారణంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలతో జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సోమవారం, మంగళవారం రెండు దినములు సెలవులు ప్రకటిస్తూ డిఈవో సుబ్రహ్మణ్యం శనివారం సాయంత్రం ఆదేశాలను జారీచేశారు.ఈ సమాచారాన్ని అన్ని డివిజన్ల అధికారులు, మండల శాఖ అధికారులందరికి, వారి పరిధిలోని హెచ్ ఎం లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఆదివారం కూడా సెలవు దినం కావడంతో పాఠశాలలకు వరుసగా మూడు దినములు సెలవులు వచ్చాయి.అదే విధంగా వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని ప్రజలు, ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాల్లో ఉన్న వాగులు వంకలు దగ్గర, ముఖ్యంగా పిల్లలు విషయంలో అందరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలియజేశారు.

## అన్నదానానికి బియ్యం వితరణ



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు వండేందుకు రాయచోటి లోని అయ్యప్ప సేవా సొసైటీ కి టిడిపి నాయకులు, యువ గళం సిద్ధారెడ్డి 30 బస్తాలు బియ్యం వితరణగా అందజేశారు. రాయచోటిలో అయ్యప్ప సేవాసొసైటీద్వారావేలాదిమంది అయ్యప్ప స్వాములకు భోజనాలు వండిస్తారు .ప్రతి ఏడాది భోజనాలకు బియ్యాన్ని వితరణగా ఇస్తున్నట్లు సిద్ధారెడ్డి తెలిపారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం చాలా గొప్పదని అన్నదానం కోసం బియ్యాన్ని వితరణగా ఇవ్వడం ఆయన మంచి మనసుకు అయ్యప్ప సేవ సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు .

## ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో ఇప్పుడు భారీ వర్షాలు కురు స్తున్న సందర్భంగా మరియు ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, ఒంటిమిట్ట ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్ అన్నారు. ముఖ్యంగా ఒంటిమిట్ట మండలంలో సోమశిల ముంపు గ్రామాలైన పెన్న పేరూరు, వెంకటాయపల్లె, ఇబ్రహీంపేట, గంగ పేరూరు, నరసన్న గారి పల్లి మరియు పెన్నా నది పరిసర ప్రాంతాలైన గొల్లపల్లి ,దర్జీపల్లి గ్రామాలలో వాగులు, వంకలు, లోతట్టు ప్రాంతాల జిల్లాలో భారీ ప్రవాహాలు వచ్చే అవకాశం ఉందని, దయచేసి ప్రజలు నదులు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, సెల్ఫీలు లేదా వేరే అవసరాల కోసం వాటి వద్దకు వెళ్లడం ప్రాణాంతకం" అని అన్నారు. కూలిపోయే ప్రమాదంలో ఉన్న పాత ఇళ్లలో నివసిస్తున్న వారు ఆలస్యం చేయకుండా, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప, వర్షం ఉధృతంగా ఉన్నప్పుడు ప్రయాణాలు చేయవద్దని, సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని కోరారు.ప్రజలకు సేవలుఅందించడానికిఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మండల ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ముంతా తుఫాన్ దాటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ముంతా తుఫాన్ దాటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను ప్రజలు తూచా పాటించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో కలిముల్లా బేగం తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు, వాతావరణ శాఖ నుండి అందిన తాజా సమాచారం ప్రకారం రాబోయే ముంతా తుఫాన్ ప్రభావం అన్నమయ్య జిల్లాపై తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు.అక్టోబర్ 26 నుండి 29 వరకు కురిసే తీవ్ర వర్షాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలుఉన్నాయనిఅధికారుల సూచనలు సలహాలను ప్రజలు తూచా పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితులు తప్ప వర్షంలో బయటకు వెళ్లరాదని తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారువంకలు, వాగులు, నదులు, చెరువులు, జలాశయాలు అన్ని నిండుకుండల్లా నిండు కొండల్లో ఉన్నాయనిసరదా కోసం నీటిలోకి దిగరాదన్నారు .ప్రమాదం పొంచి ఉన్న ప్రదేశాల వద్ద అధికారులు రేడియం స్టిక్కర్లు, రిబ్బన్లు ఏర్పాటు చేశారన్నారు. అన్ని స్థాయిల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రత్యేకంగా ఉంచాలన్నారు.విద్యుత్ అంతరాయం రోడ్లు దెబ్బతినడం చెట్లు లేదా విద్యుత్ వైర్లు తెగిపడిపోవడం ఇళ్లల్లోకి నీరు చేరడం పంట నష్టం ఆహార కొరత లేదా తాగునీరు తదితర సమస్యలు సంభవించినప్పుడు ఎవరికైనా ఎక్కడైనా ప్రమాదం గమనించినచో తక్షణం సంబేపల్లి మండలం తహసీల్దార్ కంట్రోల్ రూమ్లి నంబర్ 9182068858 కు సమాచారం అందించాలన్నారు . రాబోయే నాలుగు రోజులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.



## భాను ప్రకాష్ ఆధ్వర్యంలో చెరువు శుభ్రం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఒంటిమిట్ట మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ఈరోజు ఒంటిమిట్ట చెరువు చుట్టూ ఉన్న కంపచెట్లు మరియు అక్కడ ఉన్న చెత్తాచెదారంను శుభ్రం చేయడం జరిగింది. చెరువుకు సంబంధించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు చెరువు సంఘం అధ్యక్షుడికి ఏ మాత్రం సహకరించక పోయినా పాటూరు గంగిరెడ్డి బిజెపి మండలాధ్యక్షుడితో కలసి మాట్లాడి మన చెరువును మనమే శుభ్రం చేసుకోవాలని అందరూ కలిసి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు, చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు బాలరాజు శివరాజు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేట పట్టణ ప్రజలందరికీ అత్యవసర సూచన

మున్సిపల్ కమిషనర్ జీ శ్రీనివాసులు



**రాజంపేట ,మేజర్‌న్యూస్:** జిల్లా సర్వోన్నత అధికారి వారి ఆదేశాల మేరకు, వాతావరణ శాఖ నుండి శనివారం అందిన తాజా సమాచారం ప్రకారం రాబోయే "ముంతా" తుఫాన్ ప్రభావం అన్నమయ్య జిల్లాపై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.అక్టోబర్ 26 నుండి 29 వరకు కురిసే తీవ్ర వర్షాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశముంది. అందువల్ల ప్రజలందరూ క్రింది సూచనలను తప్పనిసరిగా పాటించవలసినదిగా మున్సిపల్ కమిషనర్ జీ శ్రీనివాసులు కోరారు. అత్యవసర పరిస్థితులు తప్ప వర్షంలో బయటకు వెళ్లరాదు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి.వంకలు, వాగులు, నదులు, చెరువులు, జలాశయాలు అన్ని నిండుకుండల్లా ఉన్నాయి. సరదా కోసం నీటిలో దిగకూడదు / దింపకూడదు.ప్రమాదం పొంచి ఉన్న ప్రదేశాల వద్ద అధికారులు రేడియం స్టిక్కర్లు, రిబ్బన్లు,సూచిక బోర్డులుఏర్పాటు చేసి ఉన్నాము. అన్నారు అలాగేతుఫాను గాలి వానలు లేదా ప్రకృతి విపత్తుల సందర్భంలో ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్న ఉదాహరణకు విద్యుత్ అంతరాయం రోడ్లు దెబ్బతినడం చెట్లు లేదా విద్యుత్ వైర్లు తెగిపడిపోవడం ఇళ్లల్లోకి నీరు చేరడం పంట నష్టం ఆహార కొరత లేదా తాగునీరు తదితర సమస్యలు సంభవించినప్పుడు ఎవరికైనా ఎక్కడైనా ప్రమాదం గమనించినచో తక్షణం కంట్రోల్ రూమ్‌కు లేదా మీ పరిధిలోని వార్డుసచివాలయ సిబ్బందికి సమాచారం ఇవ్వాల్సిన ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ కంట్రోల్ రూమ్ నంబర్: 08565-240336 అధికారులు "ప్రమాదం పొంచి ఉంది ూ ఇల్లు ఖాళీ చేయండి" అని సూచించినపుడు వెంటనే సహకరించి ఇళ్లు ఖాళీ చేయాలి. ఉన్నారు. రాబోయే నాలుగురోజులపాటుఅవసరమైన ఆహార పదార్థాలు, నీరు, దీపాలు, మందులు మొదలైనవి ముందుగానే సిద్ధం చేసుకోవాలి.ప్రజల భద్రత మా ప్రాధాన్యత. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండి, అధికారుల సూచనలను కచ్చితంగా పాటించాలని కమీషనర్, రాజంపేట మున్సిపాలిటీ జి శ్రీనివాసులు తెలియజేశారు.

# అన్నమాచార్య ప్రొఫెసర్ వెంకటసుబ్బయ్యకు పి.హెచ్.డి ప్రధానం



**రాజంపేట మేజర్‌న్యూస్:**
అన్నమాచార్య విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.చిన వెంకట సుబ్బయ్య వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయం వి.ఐ.టీ - ఏ.పీ యూనివర్సిటీ అమరావతి నుండి పీహెచ్.డి. పట్టా పొందినట్లు అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఈ.సాయిబాబా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. "కాపర్, గాడోలినియం, డైస్ప్రోసియం, జీ.డీ -డి.వై మిశ్రమ మూలకాలతో డోప్ చేసిన సీరియం ఆక్సైడ్ నానోపౌడర్ల నిర్మాణ, ఆప్టికల్ అయస్కాంత లక్షణాల సంశ్లేషణ లక్షణ నిర్ధారణ" అనే అంశంపై పరిశోధనకు వి.ఐ.టీ - ఏ.పీ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగపు ప్రొఫెసర్ ఎన్.మధుసూదన రావు మార్గదర్శకత్వం వహించారని తెలిపారు. ఈ పరిశోధనలో అరుదైన భూమి మూలకాలు మరియు ట్రాన్సిషన్ లోహ ఆక్సైడ్లు గదితాపన వద్ద పారామాగ్నెటిక్ స్వభావం ప్రదర్శిస్తున్నాయని నిర్ధారించారని, ఈ ఫలితాలు నానోపదార్థాల సాంకేతికత, అయస్కాంత పదార్థాల అభివృద్ధి ఆధునిక భౌతిక శాస్త్ర పరిశోధనలకు కొత్త మార్గాలనుసూచిస్తున్నాయనిపేర్కొన్నారు. పీహెచ్.డి. పట్టా సాధించినందుకు జి.చిన వెంకట సుబ్బయ్యను అభినందించి ఆయన సాధనపై ప్రశంసలు వ్యక్తం చేసి భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# సహకార గృహ నిర్మాణ సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్.రెడ్డెప్ప

- ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి రుణపడి ఉంటానని వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి సహకార గృహ నిర్మాణ సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్.రెడ్డెప్ప (రెడ్డి రాయల్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీలోని సహకార గృహ నిర్మాణ సంఘం కార్యాలయం వద్ద అసిస్టెంట్ రిజిస్ట్రార్,ఎన్నికల అధికారి కే.రాజశేఖర్ రెడ్డి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో సంఘం అధ్యక్షుడిగా ఎస్.రెడ్డి షంషీర్నియమితులయ్యారు.అదేక్రమంలో ఉపాధ్యక్షులుగా రెడ్డి రాయల్ ఎంపికయ్యారు.ఈయన ఎమ్మెల్యే షాజహాన్ బాషా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు.నీరుగట్టువారిపల్లి,అమ్మచెరువుమిట్ట,కోళ్లబైలు కాలనీ,బికేపల్లి కాలనీలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చేలా రెడ్డి రాయల్ తీవ్రంగా కష్టపడ్డారు. నిరంతరం ఎమ్మెల్యేని అంటిపెట్టుకొని ఉంటారు. అంతేకాకుండా కూటమి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయన సేవలను గుర్తించి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మదనపల్లి సహకార గృహనిర్మాణ సంఘం ఉపాధ్యక్షులుగా రెడ్డి రాయల్ ను నియమించారు. తనను నియమించినందుకు ఆయన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను అని స్పష్టం చేశారు.

# మెంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహసిల్దార్ తేజస్విని సూచనలు



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :**
బంగాళాఖాతంలో ఏర్పడిన మెంథా తుఫాన్ భారీ వర్షాలు కురిసేఅవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని పెద్దమండ్యం తహసిల్దార్ తేజస్విని సూచించారు.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వరుసగా ఏర్పడుతున్న తుఫాన్ల ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాగులు, వంకలు పొంగి ప్రవహి స్తున్నాయన్నారు.తద్వారా చెరువులు సైతంపూర్తిస్థాయిలోనిండిపోతున్నాయన్నారు.అంతేకాకుండా పెద్దమండ్యం వద్ద కుషావతి నది ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. అయితే బంగాళాఖాతంలో మెంథా తుపాన్ ఏర్పడడంతో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిందన్నారు. అన్నమయ్య జిల్లా డీఈఓ సైతం అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు 27,28వ తేదీలు సెలవులు ప్రకటించారన్నారు. కావున తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకి రావొద్దని సూచించారు.చిన్నపిల్లలు, యువకులు వాగులు,వంకలు, చెరువుల వద్దకు వెళ్లవద్దని సూచించారు.


# మంత్రి నాదెండ్లను కలిసిన జనసేన నాయకులు జి.సిద్ధమల్ రెడ్డి



**తంబళ్లపల్లి,మేజర్‌న్యూస్ :**
తంబళ్లపల్లి మండల జనసేన నాయకులు జి.సిద్ధమల్ రెడ్డి శనివారం తిరుపతిలో మంత్రి నాదెళ్ల మనోహరను మర్యాద పూర్వకంగా కలిశారు. తంబళ్లపల్లి మండలం, గుండ్లపల్లి పంచాయతీ చెట్లవారిపల్లికి చెందిన జనసేనపార్టీ నాయకులు సిద్ధమల్ రెడ్డి తిరుపతిలో మంత్రిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి మండలంలో జనసేన పార్టీ బలోపేతంపైన మంత్రి చర్చించారు. అదేవిధంగా రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు కిరణ్ రాయల్ ను కలిసి నియోజకవర్గ సమస్యలపై విన్నవించారు.జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి సిద్ధమల్ రెడ్డి తంబళ్లపల్లి మండలంలో పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్నారు.పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలను మంత్రి నాదెండ్ల మనోహర్,కిరణ్ రాయల్ అభినందించారు.

# శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థాన చైర్మన్గా కొట్టే సాయి ప్రసాద్

రాష్ట్ర బలిజ సేన శుభాకాంక్షలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న కొట్టే సాయి ప్రసాద్, బోర్ డైరెక్టర్‌గా రాఘవయ్య, ఇద్దరికీ రాష్ట్ర బలిజ సేన ఉపాధ్యక్షులు యర్రంశెట్టి మస్తాన్ రాయులు, రాష్ట్ర కార్యదర్శి గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, అన్నమయ్య జిల్లా బలిజ సేనఅధ్యక్షులు నరసింహ, కడప జిల్లా బలిజ సేన అధ్యక్షులు కోనేటి మురళీకృష్ణ, అన్నమయ్య జిల్లా కార్యదర్శి కొట్టే రాఘవ, కొట్టే శ్రీహరి రాయల్, ఆదివారం ప్రమాణ స్వీకారం చేపడుతున్న ఇద్దరికీ రాష్ట్రబలిజసేన తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్టే సాయి ప్రసాద్, చైర్మన్గా దేవస్థానానికి నియమితులైన సందర్భంగా ప్రజలకు దేవస్థానం తరపున విశేష సేవలు అందించాలని ఆ దేవదేవుని సన్నిధి లో ఆయన సేవలు ప్రజలకు మేలు జరిగేలా ఉండాలని కోరారు. ఆదివారం, ఉదయం కాళహస్తిలో ప్రమాణ స్వీకారానికి బలిజ సేన తరుపున అందరూ పాల్గొని ఈ సందర్భంగా సాయి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు.